
# నల్లగొండ బరిలో 31 మంది అభ్యర్థులు

- ఐదుగురు అభ్యర్థులు ఉపసంహరణ
- బరి నుండి తప్పుకున్న బిఎస్‌పి అభ్యర్థి కోమటిరెడ్డి సాయితేజరెడ్డి
- 12మంది ఆయా పార్టీల అభ్యర్థులు
- 19 మంది స్వతంత్రులు పోటీలో

8లో...




నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 16, నవంబర్ 2023 16 పేజీలు




## యాదాద్రీశా..

# ఏమిటి ఈ గోస



- అన్నప్రసాద సత్రంలో వెదజల్లుతున్న దుర్గంధం
- భక్తులతోనే ఎంగిలి ప్లేట్‌లను కడిగిస్తున్న సిబ్బంది నిర్వాకం
- దుర్వాసన నడుమ యాదాద్రీషుని అన్నప్రసాదం
- కన్నెత్తి చూడని దేవస్థాన అధికారులు



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా, దేశవ్యాప్తంగా ప్రజల ప్రశంసలు పొందుతూ తెలంగాణ వైపు చూసే విధంగా నిర్మించిన యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో ఉద్యోగుల నిర్వాకం వలన మాయని మచ్చ తెచ్చేలా దేవస్థాన సిబ్బంది ప్రవర్తిస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. సుదూర ప్రాంతాల నుండి యాదాద్రీషుని దర్శనార్ధం వస్తుంటారు. శ్రీస్వామి దర్శనంతో మోక్షం లభించిందనుకునే లోపే శ్రీస్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించాలంటేనే భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే యాదాద్రి దేవస్థాన పునఃనిర్మాణం తరువాత కొండ కింద గల లక్ష్మీ పుష్కరిణి సమీపంలో తాత్కాలికంగా అన్నప్రసాద సత్రం నడుపుతూ ప్రతి రోజు సుమారు 600ల మంది భఖ్తులకు అన్నసత్రంలో స్వామి వారు ఉన్న ప్రసాదాలను అందేలా చూస్తూ ఈ సత్రాన్ని నిర్వహిస్తున్నారు.


2లో..



- కఠిన నిబంధనలతో ఇబ్బందులు
- ఆంక్షలతో అవస్థలు
- నేటి నుండి ప్రారంభకానున్న వివాహాలు

## వివాహాలకు అడ్డంకిగా

# ఎన్నికల కోడ్..!



ప్రభాతవార్త సూర్యాపేట : కార్తీకమాసం ప్రారంభం కావడంతో శుభకార్యాలు నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభమైయ్యాయి. ఆశ్వీయుజ మాసంలో అంతంగా శుభకార్యాలు లేకపోవడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కార్తీకమాసం పవిత్రమైనందున శుభకార్యాలు నిర్వహించేందుకు ప్రజలు ముందుకు వచ్చారు. ఎన్నికల నియమావళి అమలు జరుగుతుండటంతో వివాహాలకు కొంత ఇబ్బందిగానే మారింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేస్తుండటంతో వివాహాలు జరుపుకునేందుకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేసుకుని సిద్ధం చేసుకోవాలంటే ఆంక్షలు అవస్థలకు దారితీస్తున్నాయి. ఈనెల 16 నుంచి శుభముహుర్తాలు ప్రారంభకానున్నాయి.

వివరాలు 2 లో..



# తమ్మీ..

## ఏం కావాలె!

- యువతకు తాయిలాల ఎర
- మందు, విందులతో ప్రసన్నం
- ఆకట్టుకునేలా అభ్యర్థులు పోటా పోటీ యత్నాలు

నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త: ఏ... తమ్మి ఎట్లున్నవ్... ఈసారి పార్టీకే ఓటెయ్యలే...మనమే అధికారంలోకి వస్తున్నాం నీతోపాటు మీఇంట్లో, రిలేటివ్స్, ఫ్రెండ్స్, అందరి ఓట్లు మనకు పడాలే. ఏమున్నా మనోళ్ళు వచ్చి చేసుకుంటారు. ఊళ్ళో నువ్వే ముందుండి నడిపించాలా, ఓట్లన్నీ గంపగుత్తగా మనకే పడేలా చూడాలా. సోషల్ మీడియాలో మాపార్టీనే హోరెత్తించాలి. ఇలా ఏ ఊర్లో చూసినా ఆ పార్టీ అభ్యర్థులు ఓటర్ల మధ్య ఇవే మాటలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ బరిలో నిలిచిన అభ్యర్థులు యువతను ఆకట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

వివరాలు 2 లో..



# యాదాద్రీషా .. ఏమిటి ఈ గోస

మొదటి పేజీ తరువాయి



ఈ అన్నదాన సత్రంలో ప్రతి రోజు నలుగురు దేవస్థానం ఉద్యోగులు, ఇద్దరు అర్చకులు, ఆరుగురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తుంటారు. వీరిదే ప్రతి రోజు ఈ 600ల మంది భక్తులకు భోజన సౌకర్యాలు చూసుకునే బాధ్యత. అయితే ఇందులో కొంతమంది ఉదయం విధులకు హాజరైనట్లుగా అటెండెన్స్ వేసుకుని తరువాత అక్కడ అధికారులతో చెప్పి ఇంటికి వెళ్ళి పోతున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం అన్నదాన సమయంలో భక్తులకు భోజనాలు చేసే క్రమంలో ఇక్కడ విధులు నిర్వహించే ఉద్యోగుల స్థానాల్లో భక్తులు స్వామి వారి మీద ఉన్న భక్తితో తామే సేవ చేస్తామంటూ ముందుకు వస్తున్నారు అంటూ ఆలయ అధికారులు భక్తులతో అన్న ప్రసాదాలు వడ్డించడంతో పాటు అక్కడ భక్తులు భోజనం చేసిన ఎంగిలి ప్లేట్‌లను కడిగించేత వరకు కూడా సేవా కార్యక్రమాల పేరుతో భక్తులతో ఈ పనులు చేయించడం పట్ల కొంతమంది భక్తులు ఈ పనిని చూసి యాదాద్రి దేవస్థానం అధికారులు గురించి తప్పుగా మాట్లాడే అవకాశం ఉంటుంది. అయితే వాస్తవానికి భక్తులు భోజనం చేసిన ఎంగిలి ప్లేట్‌లను ముందుగా సర్ఫ్ సబీనాతో క్లీన్ చేసి తదుపరి వేడి నీళ్లలో కడిగి ఆ ప్లేట్లలో భక్తులకు వడ్డించాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ మాత్రం కేవలం నీళ్లతో శుభ్రం చేస్తూ అది కూడా అపరిశుభ్రమైన వాతావరణంలో కడుగుతూ ఆ ప్లేట్లలోనే భక్తులకు భోజనాలు వడ్డిస్తున్నారు. అలాగే భక్తులు భోజనం చేసే ప్రాంగణంలో పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడంతో విపరీతమైన దుర్వాసనలతో కూడిన వాతావరణంలో తప్పనిసరి పరిస్థితుల్లో భక్తులు అక్కడ భోజనం చేస్తూ ఇబ్బంది పడుతూ ఎవరికి ఈ సమస్య గురించి చెప్పాలో అర్థం కాక స్వామివారికి దండం పెట్టి భోజనం చేసి వెళ్ళిపోతున్నారు. అయితే ఈ విషయంపై అన్నదాన సత్రం సూపరింటెండెంట్ శంకర్‌నాయక్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా .. ఉద్యోగులు ప్రొద్దున్నే వచ్చి మధ్యలో ఇంటికి వెళ్ళే విషయం తనతో జూనియర్ అసిస్టెంట్ తెలపలేదని అన్నారు. అలాగే భక్తులతో సేవా కార్యక్రమాల పేరుతో ఈ పనులు చేపిస్తున్న విషయం కూడా తనకు తెలువలేదని అన్నారు. ఈ విషయంపై వెంటనే ఉద్యోగస్తులతో మాట్లాడి సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చూస్తామన్నారు. భక్తులు మాత్రం యాదాద్రి దేవస్థానం ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చెందినా ఇంకా ఈ చిన్న చిన్న వసతులు కల్పించడంలో ఆలయ అధికారులు దృష్టి సారించి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.





# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

-కోదాడ బరిలో 34 మంది అభ్యర్థులు



**కోదాడ రూరల్ ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ బుధవారంతో ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ తెలిపారు. కోదాడ అసెంబ్లీలో మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ముగ్గురి అభ్యర్థుల నామినేషన్లను సరైన ధ్రువపత్రాలు లేక తిరస్కరణకు గురయ్యాయని, మరో ఇద్దరు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకోగా 34 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వెల్లడించారు. వీరిలో లింగిడి వెంకటేశ్వర్లు స్వతంత్రంగా, తండు ఉపేందర్ స్వతంత్రంగా, గంగిరెడ్డి కోటిరెడ్డి స్వతంత్రంగా, ఏఐఎఫ్‌బీ నుండి మల్లెబోయిన ఆంజనేయులు, సొరగాని సుధాకర్ రెడ్డి స్వతంత్రంగా, ధర్మా సమాజ్ నుండి మేరీగా సైదుబాబు, బెల్లంకొండ నవీన్ స్వతంత్రంగా, పిట్టల సైదులు స్వతంత్రంగా, భారత చైతన్య యువజన పార్టీ నుండి షేక్ అబ్దుల్ మాలిక్, బీఆర్ఎస్ నుండి బొల్లం మల్లయ్య యాదవ్, కొల్లు లక్ష్మీనారాయణ స్వతంత్రంగా, షేక్ మస్తాన్ సాహెబ్ స్వతంత్రంగా, చక్రాల లింగయ్య స్వతంత్రంగా, పచ్చిపాల రామకృష్ణ యాదవ్ స్వతంత్రంగా, బీఎస్పీ నుండి పిల్లుట్ల శ్రీనివాస్, ఎస్‌జేపీఐ నుండి సోంపంగి అఖిల్, కాంగ్రెస్ నుండి నలమాదా పద్మావతి రెడ్డి, సుంకర లింగారెడ్డి స్వతంత్రంగా, ఇసుగుర్తి వెంకటరమణ స్వతంత్రంగా, జనసేన నుండి మేకల సతీష్ రెడ్డి, ఎంసీపీఐ(యు) నుండి ఏపూరి సోమయ్య, కందుల మురళి స్వతంత్రంగా, సీపీఐ(ఎం) నుండి మట్టిపల్లి సైదులు, కొమ్ము రమేష్ స్వతంత్రంగా, గుణగంటి సైదులు స్వతంత్రంగా, గుండు ఉపేందర్ స్వతంత్రంగా, చెరుకుపల్లి ప్రేమ్ కుమార్ స్వతంత్రంగా, మారేడు రామకృష్ణ స్వతంత్రంగా, రైరాల సుమాన్ స్వతంత్రంగా, మునుకుంటల భవాని స్వతంత్రంగా, చేకూరి మల్లయ్య స్వతంత్రంగా, బాదే శ్రీవిద్య స్వతంత్రంగా, మంద గౌతమి స్వతంత్రంగా, బ్లూ ఇండియా పార్టీ నుండి ఇస్లావత్ రవి నాయక్ ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు.

# వివాహాలకు అడ్డంకిగా ఎన్నికల కోడ్..!

మొదటి పేజీ తరువాయి

వివాహాలు, శుభకార్యాలు జరిపేందుకు దుస్తులు, బంగారం, నగదు తదితర వస్తువులను సిద్ధం చేసుకోవాలి. వివాహం నిర్వహించాలంటే ఖర్చుతో కూడుకున్న పని. ఈ నేపథ్యంలో ధైర్యంగా ముందుకెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్తితే సీజ్ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో పెళ్లిండ్లకు, శుభకార్యాలకు కావాల్సిన నగదును తీసుకెళ్లాలంటే వెనకడుగు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఫంక్షన్‌హాల్ బుక్ చేసుకోవాలన్నా టెంట్లు, వంట మనుషులు, బంగారం, దుస్తులు కొనుగోలు చేసుకోవాలంటే పెద్దమొత్తంలో పైకాన్ని తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఎక్కడైనా పట్టుబడితే ఆధారాలు చూపించకపోతే సీజ్ చేస్తారు. తిరిగి విడిపించుకోవాలంటే సమయం తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఆంక్షలు ఇబ్బందిగా మారాయి. ప్రస్తుతం ఎన్నికల ప్రచారాలు నిర్వహించడం సభలు, సమావేశాలు వివిధ పార్టీల అభ్యర్థులు ఏర్పాటు చేస్తుండటంతో ఫంక్షన్ హాల్లు కూడా దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో శుభకార్యాలు నిర్వహించు కోవాలనుకునే ముందస్తుగా బుక్ చేసుకోవాల్సి వస్తుంది. వివాహాలకై కార్లు, బస్సులు అవసరం. ఎన్నికల షెడ్యూల్ జారీకాగానే వివిధ పార్టీల అభ్యర్థులు కార్లను ప్రచారం నిమిత్తం బుక్ చేసుకోవడంతో దొరకడం లేదు. పలువురు అభ్యర్థులు ప్రైవేట్ వాహనాలను ప్రచారానికి వినియోగిస్తున్నారు. శుభకార్యాలు నిర్వహించు కోవాలనుకునే వారికి వాహనాల కొరత ఏర్పడింది. ఇది ఇలా ఉండగా డిజిటల్ లావాదేవీలు కూడా పెద్దమొత్తంలో చేసే పరిస్థితి లేదు. రూపాయలు లక్షకు మించి డిజిటల్ లావాదేవి నిర్వహిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. డిజిటల్ లావాదేవీలపై కూడా నిఘా ఉంచారు. ఏమాత్రం అనుమానం వచ్చిన నోటీసులు జారీ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కేసులు కూడా నమోదులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుభకార్యాలు నిర్వహించేందుకు జంకుతున్నారు. కార్తీకమాసంలో ప్రతి ఒక్కరూ శుభకార్యాలను నిర్వహించుకోవాలని చూస్తుంటారు. అనుకోకుండా ఎన్నికలు రావడంతో ఆలోచనలో పడ్డారు. ఇబ్బందులు ఎదుర్కొన్న దానికంటే ఎన్నికలు అయిన తరువాతే కార్యక్రమాలు నిర్వహించుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతూ సర్దుకపోతున్నారు. ఏదీ ఏమైనప్పటికి ఎన్నికల కోడ్ ఆంక్షలు శుభకార్యాలపై పడిందనడంలో సందేహం లేదు.

# అసెంబ్లీ బరిలో 13మంది

**దేవరకొండ,15నవంబర్,ప్రభాతవార్త:** దేవరకొండ అసెంబ్లీ ఎన్నికలకు సంబందించి బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో 13మంది అభ్యర్థులు బరిలో నిలిచారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు పేర్కొన్నారు, దేవరకొండ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ఉపసంహరణ కార్యక్రమంలో ఎవరుకూడా ఉపసంహరించుకోలేదు. మొత్తం 18మంది నామినేషన్‌లు దాఖలు చేయగా , 5మంది అభ్యర్థుల నామినేషన్‌లు తిరస్కరణకు గురయ్యాయి. 8మంది వివిధ పార్టీలకు చెందినవారు ఉండగా, 5స్వతంత్ర అభ్యర్థులు బరిలోఉన్నట్లు తెలిపారు.

# నామినేషన్ ఉపసంహరణ

**చండూరు,15నవంబర్,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో 51మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించగా , సరైన సమాచారం లేని కారణంగా ఎన్నికల అధికారులు పందుల పొందరీ నామినేషన్ తిరస్కరించారు. నామినేషన్ ఉప సంహరణకు చివరి రోజు బుధవారం 11మంది అభ్యర్థులు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. దామోదర్‌రావు తెలిపారు. దీంతో 39మంది ఎన్నికల బరిలో నిలవనున్నారు. నామినేషన్ ఉపసంహరించుకున్నవారిలో బిఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకరాచారి , స్వతంత్ర అభ్యర్థులు లింగాల శ్రీనివాస్,సిలువేరు మల్లయ్య, నూనె కోటి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బేరి వెంకటయ్య మర్రి రామస్వామి,దుడుకు లక్ష్మినారాయణ, బోల్గూరి కిరణ్, మెగావత్ గణేష్, ఉప్పునూతుల ఉపేందర్ తదితరులు ఉన్నారు. కాగా బిఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకరాచారి కార్యకర్తలకు ఎలాంటి సమాచారం లేకుండా నామినేషన్ ఉపసంహరించుకోవడం సంచలనంగా మారింది.

# తమ్ముళ్ళు... ఏం కావాలె!

మొదటి పేజీ తరువాయి

విందులు తాయిలాలతో వారిని ప్రసన్నం చేసుకునేందుకు ఆరాటపడుతున్నారు.

### యువత టార్గెట్...

నామినేషన్ల పర్వం ముగియడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు రెబెల్గా నిలిచిన వారు ఎన్నికల ప్రచారంపై పూర్తి దృష్టి సారించారు. వివిధ వర్గాల గంపగుత్త ఓట్లపై నజర్ వేశారు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంతో పాటు ఓట్ల కీలకంగా ఉన్న యువతపై ఫోకస్ పెంచారు. వారిని తమ వైపు తిప్పుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. జిల్లా జనాభాలో సగభాగం ఉన్న యువత వైపు అన్ని పార్టీల ఇదే ఆలోచన చేస్తున్నాయి. వీరిని ఆకర్షిస్తే తమ ప్రచారం సులువు కావడంతో పాటు ఓట్లు కలిసి వస్తాయని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ప్రధాన పార్టీలతో పాటు ఆర్థికంగా బలంగా ఉన్న స్వతంత్ర అభ్యర్థులు సైతం వారిని ఆకట్టుకునేందుకు పోటా పోటీగా ప్రయత్నిస్తున్నారు.

**జోరుగా విందులు....**

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు యువత తమ వెంట ఉండాలని ఉద్దేశంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు వారికి మందు, విందులలో ముంచెత్తుతున్నారు. తాము కోరుకున్న బ్రాండ్ల మందులతో పాటు నాన్‌వెజ్‌తో కూడిన దావతులను అరెంజ్ చేస్తూ నిత్యం వారిని ఖుషి చేస్తున్నారు. పట్టణాలతో పాటు అన్ని గ్రామాలలోనూ ప్రస్తుతం ఇదే పరిస్థితి. సదరు నాయకులు యువతతో నిత్యం టచ్‌లో ఉంటూ వారు అడిగింది కాదనకుండా సమకూరుస్తున్నారు.

### తాయిలాల ఎర.....

విందులతో పాటు యువతను ఆకట్టుకునేలా వివిధ రకాల తాయిలాల ఎర వేస్తున్నారు. వాహనాలకు అవసరమైన ఇంధనం సమకూర్చడంతో పాటు మొబైల్ ఫోన్లకు ఆరు నెలల నుంచి ఏడాది వరకు అవసరమైన రీచార్జీలు చేయిస్తున్నారు. యువత సేవలను వినియోగించుకునేలా క్రీడా పరికరాల కిట్లను అందజేస్తున్నారు. మరికొంత మంది నాయకులు ఈ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే గోవా వంటి విహారయాత్రకు తీసుకువెళ్ళేలా ప్రణాళికలు సైతం సిద్ధం చేసుకుంటున్నారు. ఇదే అదునుగా యువత సైతం నాయకులకు ముందు తమకు అవసరమైన డిమాండ్లను ఉంచుతున్నారు. అయితే వాటన్నింటిని నెరవేర్చే దిశగా అభ్యర్థులు ప్రత్యేకంగా ద్వితీయ శ్రేణి నాయకులకు బాధ్యతలు అప్పగించడం సర్వత్ర ఆసక్తికరంగా మారింది.

# అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

**నార్కట్‌పల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**

మారుతున్న వాతావరణం దృష్ట్యా ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తగా గ్రామంలోని అన్ని ప్రధాన కూడళ్లలో, వార్డులలో కూడా దోమల నివారణ ముందును స్మోక్ గన్ ద్వారా గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితీ కార్యదర్శి సుభానుద్దీన్‌ల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ సిబ్బంది పిచికారీ చేశారు. రానున్న రోజులలో ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రజలు కూడా తమ ఇండ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, నవంబర్ 15, (ప్రభాతవార్త):

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పల్లపు ఇస్తారి, పల్లపు బజారు, చింతల సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 10వేల చొప్పున పంపించిన రూ. 30వేల నగదును బుధవారం ట్రస్ట్ సభ్యులు, నాయకులు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పొలగాని స్వామి, ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, జన్నపాల శ్రీను, నడింపల్లి గోపాలు, ఉడుగు పాండు, రూపని ఎల్లయ్య, రాచమల్ల వెంకన్న, బోయస్వామి, చిన్న స్వామి, మాదగోని నరేష్, సోమన బోయిన మహేష్, దండంపల్లి శివ, మర్రి అశోక్, సుగూరి శ్రవణ్, ఈదుల



శివ, రూపని వెంకన్న, జన్నపాల స్వామి, సాగర్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## పిఆర్‌టియు తెలంగాణ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాదం భిక్షపతి

చిట్యాల,నవంబర్ 15, (ప్రభాతవార్త):



నల్లగొండ పట్టణంలోని ఎస్‌బిఆర్ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన పిఆర్‌టియు తెలంగాణ నల్లగొండ జిల్లా సర్వసభ్య సమావేశంలో చిట్యాల మండల గౌరవ అధ్యక్షులుగా పనిచేస్తున్న బాదం బిక్షపతిని సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి బిక్షం గౌడ్‌ల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతిని చిట్యాల మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేబల్లి శరత్, బండ విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి, దంతూరి సైదులు గౌడ్, యాదయ్య, వనజ, అంజయ్య, లింగస్వామి, కరుణాకర్ గౌడ్ తదితరులు అభినందనలు తెలిపారు.

## భగవాన్ బీర్సాముండా జయంతి

దేవరకొండ,15నవంబర్,(ప్రభాతవార్త):



భగవాన్ బీర్సా ముండా జయంతి సందర్భంగా పట్టణంలోని వివేకానంద ఒకేషనల్ కళాశాలలో ఎబివిపి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపిచంద్ మాట్లాడుతూ ఆదివాసి ప్రజల హక్కులకోసం పోరాడిన యువకిశోరం బీర్సా ముండా అని అన్నారు. అణగారిన ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడిన నిజమైన మహానుభావుడుఅని, స్వతంత్ర ఉద్యమానికి సామాజిక సామరస్యంకోసం చేసిన కృషి దేశ ప్రజలకు ఎల్లవేళలా స్పూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు అంకురి శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్చార్జ్ యలమల్ల హేమ సుందర్, అమితేష్, ఈశ్వర్, అంజలి, కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాబంధుల పార్టీ కాంగ్రెస్‌ను రాష్ట్రంలో రానివ్వం

కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే గోసపడతారు

అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ గెలుపుకు నాంది : బిఆర్ఎస్ నేత జిట్టా

బీబీనగర్, నవంబర్ 15 (ప్రభాతవార్త



సిఎం కేసిఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ గెలుపుకు నాంది పలుకుతాయని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పలువురు నాయకులు జిట్టా సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో సారి భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ రాబంధుల పార్టీని ఆ పార్టీకి ఓట్లేస్తే అంతేనన్నారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్‌రెడ్డి, నాయకులు ఆకుల ప్రభాకర్, బత్తుల శ్రీనివాస్, చింతల లక్ష్మీనారాయణ, కడెం సాయిలు, సోమవారం శంకర్, ఇస్తారి, చంద్రశేఖర్, శ్రీకాంత్, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, చెరుకు భాస్కర్, గండ్ల రవి, కనకబోయిన నాగరాజు తదితరులున్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పైళ్ల వనితారెడ్డి

బీబీనగర్, నవంబర్ 15 (ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రాఘవాపురం, రుద్రవెల్లి గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితారెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని కేసిఆర్ బరోసా పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పైళ్ల నాయకత్వంలో కేసిఆర్ సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించడం జరిగిందని, మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, గాదె కవిత నరేందర్‌రెడ్డి, రాపర్తి రామకృష్ణ, జక్కి నగేష్, పిట్టల శ్యామల శ్రీనివాసులు, జాన మల్లేశం తదితరులున్నారు.

## కుంభం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

బీబీనగర్, నవంబర్ 15 (ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు, మహదేవపురం గ్రామాలకు చెందిన పలువురు నాయకులు బుధవారం భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొండమడుగు గ్రామానికి చెందిన కొంగల నర్సింగరావు, బండారి శ్రీరాములు, మహదేవ పురంకు చెందిన ఎలిమినేటి స్వామిరెడ్డి, ఆకుల శివప్రసాద్, దేవరకొండ స్వామి, మునిగాల లక్ష్మయ్య, ఎండి.ఖలీల్‌పాషా, వెంగళ బాల్‌రెడ్డి, పచ్చిమట్ల రాము, మునిగాల లింగస్వామి, మునగాల సాయి, జంగయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా కార్యక్రమంలో పంజాల ఆంజనేయులు గౌడ్, ఎండి.అఫ్రోజ్ అలీ, తోట మహేష్, దేశం విజయ్, దండెం ప్రభాకర్, కావడపు శివారెడ్డి, కందాటి లక్ష్మారెడ్డి, దండె రవి, మునగాల జంగయ్య, గాండ్ల నాగేష్, పచ్చిమట్ల కృష్ణ, చెవుల కర్ణాకర్‌రెడ్డి, మునిగాల రామదుర్గయ్య, మధు తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

బీబీనగర్, నవంబర్ 15 (ప్రభాతవార్త

భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజవకర్గాల పోలీసు పరిశీలకుడు విపుల్ కుమార్ బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామంలోని 100,101 పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనతరం టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించారు. ఎన్నికల రోజున ఓటర్లకు కల్పించే సౌకార్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎసిపి వెంకట్‌రెడ్డి, సిఐ సత్య నారాయణ, ఎస్ఐ యుగేందర్ తదితరులున్నారు.



## ఎస్‌జీఎఫ్ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన సీహెచ్ తేజు

హాలియా, (ప్రభాతవార్త). నవంబర్ 15:



ఈనెల 16, 17 తేదీలలో సూర్యా పేట జిల్లా నడిగూడెంలో జరగనున్న అండర్-14 ఎస్‌జీఎఫ్ ఫుట్‌బాల్ పోటీలకు హాలియాకి చెందిన చింతల చెర్వు తేజు ఎంపికయ్యాడు. తేజు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ చందూరు నందు 9వ తరగతి చదువు తున్నాడు. ఎంపికైన క్రీడాకారుడిని పాఠశాల ప్రిన్సిపాల్, కోచ్ లింగ్యా నాయక్, ఉపాధ్యాయులు అభి నందించారు.

## ఎమ్మెల్యే తనయుని ఆర్థిక సహాయం

చండూరు,15నవంబర్,(ప్రభాతవార్త):



చండూరుకు చెందిన నిరుపేద చేనేత కార్మికుడు తిరందాసు రామచంద్రం (70) మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయాన్ని బుధవారం చేనేత పరిరక్షణ సేవా సమితి(సిపిఎస్) సభ్యులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనయుడి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి 10వేల రూపాయలను పంపించారు. వాటిని చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్) అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ మృతుని భార్యకు అందజేశారు. సిపిఎస్ ఆధ్వర్యంలో తగినవిదంగా ఆదుకుంటామని తెలిపారు. అదేవిదంగా కౌన్సిలర్ కోడి వెంకన్న 5వేల రూపాయల ఆర్థిక సహాయం మృతుడి కుటుంబానికి అందజేశారు. మరో కౌన్సిలర్ 50కిలోల బియ్యం ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఎస్ సభ్యులు కర్నాటి శ్రీనివాసులు, ఏలె శ్రీను, చెరుపల్లి కృష్ణ, సంగేపు శ్రీను, వర్కాల విజయ్‌కుమార్, చెరుపల్లి నరేష్, తదితరులు ఉన్నారు.

## నామినేషన్ ఉపసంహరణ

చండూరు,15నవంబర్,(ప్రభాతవార్త):



మునుగోడు బిఎస్పీ పార్టీ అభ్యర్థి ఆందోజు శంకరాచారి తన నామినేషన్ బుధవారం ఉప సంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు తెలిపారు. తన నామినేషన్ దాఖలు దాఖలు చేసిన నాటినుండి బిఎస్పీ అభ్యర్థి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ దూసుకుపోతున్న సమయంలో ఒక్కసారిగా ఆయన నామినేషన్ ఉపసంహరణ విషయం తెలియడంతో నియోజకవర్గ బిఎస్పీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు.

## కట్టంగూర్‌లో హైవేపై ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో తనిఖీలు

### రూ.80వేల నగదు స్వాధీనం

*కట్టంగూర్, నవంబర్ 15, ప్రభాతవార్త*



ఎలాంటి అనుమతులు లేకుండా వాహనంలో డబ్బులను తీసు కెళ్తుండగా హైద్రాబాద్ -విజయ వాడ జాతీయ రహదారిపై కట్టంగూర్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం సమయంలో ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు నల్లగొండ ఎక్స్ రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టగా విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపుకు వెళుతున్న ఇన్నోవా వాహనం నెంబర్ ఏపీ 16ఎఫ్ఎల్ 2019 వాహనంలో ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకువెళుచున్న రూ.80వేల 300ల నగదును స్వాధీనపరచుకొని నల్గొండ డిటిఓ యందు డిపాజిట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులను గానీ, మద్యాన్ని గాని తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## మత్సకారులు సద్వినియోగం చేసుకోవాలి

*డిండి, నవంబర్ 15,ప్రభాతవార్త*

మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించాలని డిఎఫ్ఓ వెంకన్న, ఎంపిడిఓ మారయ్యలు పేర్కొన్నారు. బుధవారం వారు డిండి ప్రాజెక్టులోకి 7.29 'లక్షల చేపపిల్లలను సీడ్‌ను వదిలారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు ఈ సీడ్ ద్వారా ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిండి మత్స్యసహకార సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, సొసైటీ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌పేట చెక్‌పోస్టును సందర్శించిన సిపి చౌహాన్

*చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం తూఫ్రాన్‌పేట వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును బుధవారం రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్.చౌహాన్ సందర్శించి పరిశీలించారు. వాహణాల తనిఖీలు, కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. పకడ్బందీగా వాహనాలను తనిఖీ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ దేవేందర్, ట్రాఫిక్ పోలీసు, ఎన్నికల అధికారులు తదితరులున్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ

*నడిగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:*



మండలంలోని సిరిపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ ఇచ్చారు. 15రోజులు విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహకులను సన్మానించారు. ట్రైనింగ్ టీచర్ కరుణసాగర్, ట్రైనింగ్ నిర్వహకుడు మేకల నాగరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామా ల్లో లేబర్‌కార్డుపై అవగాహన కల్పిస్తూ కార్మికులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చెన్నకేశావపురం, రత్నావరం, సిరిపురం గ్రామాల్లో కూడా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సది వ్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనము

*నకిరేకల్, నవంబర్ 15, ప్రభాతవార్త*

అప్రజాస్వామీక కేసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించుటకు ఉద్యమకారులు నిరుద్యోగులు రైతులు కార్మికులు కృషి చేయాలనే అంశముతో గురువారం నకిరేకల్‌లోని గీతా భవన్‌లో సాయంత్రం నాలుగు గంటలకు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఈ సమ్మేళనమునకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరుకావాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్‌రెడ్డి కోరారు. ఈమేరకు బుధవారం ఆయన నకిరేకల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశములో మాట్లాడుతూ ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతున్నారని, తెలంగాణ ఆర్థిక సామాజిక జీవనాన్ని పూర్తిగా విధ్వంసం చేసి ప్రజాస్వామ్య పాలనా విలువలపై తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలపై ఇనుప పాదం మోపిన ఈ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడకపోతే అసాధారణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను కాపాడుకోలేమన్నారు. ఇప్పుడు ఈ చారిత్రక బాధ్యతను నెరవేర్చేందుకు తెలంగాణ సమాజం నుండి వచ్చిన విలువైన ప్రజాభిప్రాయాలను గౌరవించాల్సిన బాధ్యత ఉందని, దశాబ్దాల ప్రత్యేక కళ సాకారం చేయడమే గాక ఇప్పుడు తిరిగి తెలంగాణలో ప్రజాస్వామ్యము వాతావరణం కల్పించడానికి సహకార ఉద్యమ ఆకాంక్షలను సహకార



చేసుకొనుటకు ఈ సమ్మేళనం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నియోజక వర్గం కన్వీనర్ పులి పాపయ్య, విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీరనాయక్, తెలంగాణ ఉద్యమ నేతలు యానాల లింగారెడ్డి, నాగులవంచ వెంకటేశ్వరరావు, బొమ్మకంటి కొమరయ్య తెలంగాణ ఉద్యమ నాయకులు,పల్లెబోయిన జానీ,నుక మల్లేష్,ఒంటెపాక సైదులు, ఒంటెపాక శ్రీనివాస్, మాదగోని మోహన్,జి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త కేసీఆర్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేటలో బుధవారం ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ చేపట్టారు. ప్రచారంలో భాగంగా కేసీఆర్ పథకాలు ఈ దేశంలో ఎక్కడా లేవని, కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఈ పథకాలు ఉన్నవన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకాల సృష్టికర్త అని కొనియాడారు. ప్రజలు ఆలేరులో మూడవసారి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు

## పోటీ నుండి తప్పుకున్న 5గురు వ్యక్తులు

### పోటీలో నిలిచిన 15మంది అభ్యర్థులు

కోరుట్ల, ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా సోమవారం పోటీలో ఉన్న అభ్యర్థుల నామినేషన్‌ల స్క్రూటిని నిర్వహించగా అందులో 5గురు అభ్యర్థుల నామినేషన్‌లు తిరస్కరించగా, నామినేషన్‌ల ఉపసంహరణలో జువ్వాడి నవనీతకృష్ణారావు, ఆకుల హన్మండ్లు, దీటి సుభాష్, పోతు నాగార్జున్, కొండ చంద్రమాణిక్యం 5గురు అభ్యర్థులు ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారి, ఆర్డీఓ రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శాసన సభ ఎన్నికల్లో మొత్తం 25మంది అభ్యర్థులు నామినేషన్‌లు వేయగా అందులో 5గురి నామినేషన్ తిరస్కరించామని, 5గురు అభ్యర్థులు నామినేషన్‌లు ఉపసంహరించుకున్నారని, పోటీలో 15మంది అభ్యర్థులు నిలిచారన్నారు. బీజేపీ నుండి అరవింద్ ధర్మపురి, బీఆర్ఎస్ నుండి కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ నుండి జువ్వాడి నర్సింగరావు, బీఎస్పీ నుండి పూదరి నిషాంత్‌కుమార్ కార్తికేయ, లోక్‌తంత్రిక్ జనతాదళ్ నుండి అల్లె పాండురంగ, ఉత్తర రాష్ట్రీయ తెలంగాణ పార్టీ నుండి దండు ధనుంజయ్, ధర్మసమాజ్ పార్టీ నుండి పొడేటి రమేష్, బహుజన్ ముక్తి పార్టీ నుండి దయ్యా రఘువీర్ కుమార్, ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ నుండి చెన్నమనేని శ్రీనివాస్‌రావు, భారత చైతన్య యువజన పార్టీ నుండి గుయ్యా సాయికృష్ణమూర్తి, స్వతంత్ర అభ్యర్థులుగా ఆరె రాజేందర్, మానుక ప్రవీణ్, ముత్యం రఘు, ఎండి.రషీద్‌ఖాన్, వేముల విక్రమ్‌రెడ్డిలు పోటీలో నిలిచారన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో స్వయం పరిపాలన దినోత్సవం

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో ఉపాధ్యాయ వస్త్రదారణలతో చిన్నారులు కేంద్రానికి చేరుకోని, తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. దీంతో చిన్నారులు ఆయా రకాల వస్త్రధారణలో పలువురిని ఆకర్షించారు. ఈ వేడుకల్లో అంగన్‌వాడీ టీచర్ మధర, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్ప ఆలయంలో మాలధారణ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్‌తో పాటూ 11మంది స్వాములు శ్రీఅయ్యప్ప మాలధారణ చేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కోరుట్లలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో పెద్ద ఎత్తున మాలధారణ చేయడం జరుగుతుంది. నేటి నుండి అయ్యప్ప మాలధారణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని దుంపేట్ గ్రామానికి చెందిన సైదు గంగనర్సయ్యా అనే వ్యక్తి గత కొన్ని రోజులతో అనారోగ్యంతో మృతి చెందాడు. గంగనర్సయ్యా నిరుపేద కుటుంబానికి చెందడంతో అతని భార్య లక్ష్మీ కూలీ పనిచేస్తు ఇద్దరి పిల్లలను పోషించడం ఇబ్బందిగా మారింది. విషయం తెలిసిన జిల్లా సహాయ బృందం ఆధ్వర్యంలో లక్ష్మీ కుటుంబానికి 25కిలోల బియ్యంతో పాటూ 15రకాల నిత్యావసర వస్తువులు, రూ. వెయ్యి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు తీగల నరేష్, రవి, మనోజ్, తునికి గంగనర్యయ్య, ప్రేమ్‌కుమార్, రణధీర్, షాదిక్, అఖిల్, నాగరాజు, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్సాముండా జయంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో బీర్సాముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నగదర కార్యదర్శి మాడవేని సునీల్ మాట్లాడుతూ బీర్సాముండా 1875లో జార ఖండ్ రాష్ట్రంలో జన్మించాడని, క్రిస్టియన్, మైనార్టీ పాఠశాలలో విద్యాభ్యాసం, బ్రిటిష్ వారు రైతుల నుండి శిస్తులను చెల్లించకపోతే వారి భూములను స్వాధీనం చేసుకుంటున్న సందర్భంగా వారికి వ్యతిరేకంగా ఆదివాసుల హక్కుల కోసం అనే ఉద్యమాలు చేసి 1900 సంవత్సరంలో మృతి చెందాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిపల్లి పవన్, సంజీవ్, అభిరామ్, శివ, పవన్, మణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీలకు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే..

**-బీజెపి,కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్‌లు గల్లంతవ్వడం ఖాయం**
**-గీసుకొండ మండలంలో ఇంటింటి ప్రచారం**
**-పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*పరకాల, నవంబర్ 15, ప్రభాతవార్త*

ప్రతిపక్ష పార్టీలకు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లేనని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గీసుకొండ మండల పరిధిలోని చంద్రాయిపల్లి, రాంపూర్, మారి యాపురం గీసుకొండ, మనుగొండ, గంగదేవ పిపల్లి, ఊకల్ హవేలీ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా గ్రామాల్లో ప్రజలు మంగళహారతులు, బతు కమ్మలు, డప్పుచప్పుళ్లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పుదారిన మీరు బిజెపి పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రైతులు వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటర్లు పెట్టమని చెప్పినట్లు అవుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకుంటు న్నార న్నారు. రైతులకు కేసిఆర్ 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చారన్నారు. కళ్యాణలక్ష్మి, పథకం



ద్వారా పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉంటూ ఆదుకుంటున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీకి భారీగా ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు.

**రాష్ట్రాన్ని కాపాడుకుందాం....**

సీఎం కేసిఆర్ పాలనలో పరకాల నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చెందిందని స్పష్టం చేశారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోయే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మూడోసారి కేసిఆర్‌ని ముఖ్య మంత్రి చేసి ప్రతిపక్షాల నుండి రాష్ట్రాన్ని కాపాడు కుందామని అన్నారు.

**కాంగ్రెస్‌కు ఓటేస్తే కన్నీళ్లే....**

కాంగ్రెస్ పాలనలో కొత్త పింఛన్ రావాలంటే... అప్పటికే పింఛన్ వస్తున్న వారు చనిపోతేనే వచ్చే అవకాశం ఉండేదని దర్మారెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పింఛన్‌ను క్రమంగా పెంచమని..ఈ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంగా రూ.5016కు పెంచుతామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు ఉంటే వార్త.. నేడు బిఆర్ఎస్ పాలనలో కరెంటు పోతే వార్త... నాడు రైతు ఆత్మహత్యలు... నేడు రైతు బంధులు... ఇవన్ని ప్రజలు గమణించాలన్నారు. ఆలోచించాలి. అధికార దాహంతో ప్రజలను మోసం చేయాలని, కాంగ్రెస్, బిజెపి పార్టీలు చూస్తున్నాయన్నారు. ప్రలోభాలకు గురి చేయాలని చూస్తున్నాయి. నేడు నేను చేసిన అభివృద్ధి మీ ఇంటిముందు, కంటి ముందు మరింత అభివృద్ధి చేసి యువత భవిష్యత్తుకు బాటలు వేస్తానని అన్నారు. నేడు పరకాలలో భరిలో ఉన్న ప్రతిపక్ష నాయకులకు ప్రజల కష్ట నష్టాలు తెలిసిన వారు కాదు. ఎన్నికల్లో ఓడిపోయాక వారి అడ్రస్



ఉండదన్నారు. పక్క నియోజకవర్గ వాళ్లు తరిమికొడితే ఇక్కడి వచ్చారు. వారు మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దికి జననీరాజనాలు

**-బతుకమ్మలు కోలాటాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు**

*నర్సంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త*

శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి బుధవారం నర్సంపేటలోని పలు గ్రామాల



ప్రజలు నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో భాగంగా నాగుర్లపల్లి, మాదన్నపేట, బోజ్యా నాయక్ తండా, బాంజిపేట, చంద్రయ్యపల్లి, దాసరపల్లి, కమ్మపల్లి తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు కోలాటాలు, బతుకమ్మలతో పెద్దికి స్వాగతం పలికారు. ఎంతో ఉత్సాహంగా మహిళలు కార్యకర్తలు నృత్యాలు చేస్తూ పెద్దన్నకు జేజేలు పలికారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేశానని వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నేను ఈ ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలనే తపనతో గోదారి జలాలను పాఖాలకు రప్పించి రైతుల కాళ్లు కడిగానన్నారు. ఒకప్పుడు రబిలో ఎడారిగా కనిపించే నర్సంపేట పంట పొలాలు నేడు పచ్చని పైర్లతో కళకళలాడు తున్నా యన్నారు. పాఖాల, రంగాయచెరువు, మాదన్నపేట చెరువుల క్రింద రెండో పంటగా వరిసాగును చూస్తుంటే మనసు పులకరించి పోతుంద న్నారు. మాదన్నపేట చెరువును మినిట్యాంక్ బండ్‌గా నిధులు తీసుకొస్తే నా ప్రత్యర్థి టెండర్ దక్కించుకొని కేవలం మట్టి పనులు మాత్రమే చేసి పని పూర్తి చేయకుండా పోయాడ న్నారు. అంతేగాకుండా విద్య, వైద్య పరంగా రవాణాపరంగా ఎంతో అభివృద్ధి చేయించా న్నారు. ముఖ్యంగా నర్సంపేట మండలం లోని తండాలలో అసైన్డ్ భూములకు పట్టాలు ఇప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించు కొని సర్వే చేయిస్తామని అన్నారు. నర్సంపేట నుంచి చంద్రయ్యపల్లి మీదుగా నల్లబెల్లికి రోడ్డు నిర్మాణం కోసం రూపాయలు 42 కోట్లు మంజూరి చేయించానన్నారు. నియోజక వర్గానికి ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని తాను గెలిస్తేనే పనులన్ని పూర్తయ్యే పరిస్థితి ఉన్నందున మరోకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో ప్రతి గ్రామంలో పార్టీలక తీతంగా అభివృద్ధి చేశా న్నారు. పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, దళితబంధు, బీసీ బందులను రాజకీయాలకు అతీతంగా అమలు చేసి నా చిత్తశుద్ధిని చాటుకున్నానన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎలాంటి పక్షపాతం లేకుండా అభివృద్ధికి పాటు పడ్డాన న్నారు. కరోనా కష్టకాలంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా భావించి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తనకు కరోనా పాజిటీవ్ ఉన్నప్పటికి



ప్రజలకు పండ్లు ఫలాలతో పాటు వైద్య సేవలు అందించేందుకు కృషి చేశానన్నారు. ఎంతో మంది నిరుద్యోగులకు స్కిల్‌డెవలప్మెంట్ కోసం శిక్షణ ఇప్పించామన్నారు. ఈ ప్రాంత ప్రజలు బాగుండాలనే లక్ష్యంతో తాను ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఒప్పించి మెప్పించి అన్ని రంగాలలో అనుకున్న మేరకు నిధులు మంజూరి చేయించి అభివృద్ధికి పాటు పడ్డాన న్నారు.అభివృద్ధి కోసం తెచ్చిన కోట్ల నిధుల పనుల్లో కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని కొన్ని ప్రగతిలో ఉన్నాయని మరోక సారి తనకు అవకాశాన్ని ఇస్తే నర్సంపేట నియోజక వర్గాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు. నా గెలుపు కోసం అన్ని వర్గాల ప్రజల ఆలోచన చేయాలని కోరారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఎర్రబెల్లికి మద్దతు తెలిపిన వడ్డెర కాలనీ యువకులు

*రాయపర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని కొలనుపల్లి గ్రామంలో వడ్డెరకాలనికి చెందిన యువకులు బుధవారం పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ



మంత్రి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి పూర్తి మద్దతు తెలిపారు. రాభోయే ఎన్నికల్లో ఎర్రబెల్లి భారీ మెజార్టీతో గెలిచే విధంగా కృషి చేస్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎం.రంగాచారి, ఆలకుంట స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగల నర్సయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నడికూడ సబ్‌పోస్టాఫీస్ ఆకస్మిక తనిఖీ చేసిన పరకాల ఏ.ఎస్.పి

*నడికూడ,(ప్రభాతవార్త:*



నడికూడ సబ్ పోస్టాఫీసును పరకాల ఏ.ఎస్.పి జె అనంతరామ్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఇందులో భాగంగా పోస్టాఫీసులో వచ్చే ఉత్తరాలు,ఉపాది హామీ డబ్బులు.ఆసరా పింఛన్లు,ఫిక్స్‌డ్ డిపాజిట్స్,చిన్న మొత్తాల పొదుపు సంస్థ డబ్బులు,ప్రజలకు అందుతున్న అన్ని రకాల పోస్టాఫీసు స్కీమ్‌పై పరిశీలన చేశారు.ఆసరా పెన్షన్‌దారులకు చిల్లర డబ్బులతో సహ ఇవ్వాలని ఉద్యోగులకు తెలిపారు.నడికూడలో సమావేశం ఏర్పాటు చేసి రూ.399తో 10 లక్షల టాటా ఇన్సూరెన్స్ స్కీమ్,రూ,396తో బజాజ్ ఇన్సూరెన్స్ స్కీమ్‌లను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పోస్టాఫీసు సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు.లబ్ధిదారులకు అందించే పోస్టాఫీసు సర్వీసులో ఉద్యోగాలు ఎలాంటి తప్పిదాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అసెంబ్లీ నియోజకవర్గాల్లో 5మోడల్, 5మహిళా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

*మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త*

జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో 5మోడల్ పోలింగ్ కేంద్రాలు, 5మహిళా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినందున అందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సాధారణ పోలింగ్ కేంద్రాల వసతుల కల్పన కంటే మిన్నగా మోడల్, మహిళ పోలింగ్ కేంద్రాలను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మిషన్ భగీరథ రన్నింగ్ నీరు ఉండి తీరాలన్నారు. ఎన్ఆర్, ఈజిఎస్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, మన ఊరు.. మనబడి క్రింద కాంపౌండ్ వాల్ నిర్మాణాలు, గ్రామ పంచాయతీ నిధులతో ర్యాంప్స్, లైట్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. బిఎల్ఓలచే పోలింగ్ కేంద్రంలో సిసి కెమెరాలు, త్రిపిన్ ప్లగ్ వంటివి పోలింగ్‌కేంద్రాల్లో అవుట్‌మ్యాపును రూపొందించాలన్నారు. ఈ నెల 23నుండి 25వ తేదీలోపు జిల్లా కేంద్రం నుండి పంపిస్తామని 28తేదీ లోగా పోలింగ్ కేంద్రాల లోకేషన్‌కు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జెడ్పిసిఈవో రమాదేవి, ఇంజనీరింగ్ అధికారులు తానేశ్వర్, సురేష్, హేమలత, అరుణ్‌కుమార్, ఎంపిడివోలు పాల్గొన్నారు.

## ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

*మరిపెడ, నవంబర్15, ప్రభాతవార్త*



త్వరలో జరుగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలను అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు ఈరా సింగల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎన్నికల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి నర్సింహరావు ఆధ్వర్యంలో సాధారణ ఎన్నికల్లో అధికారులు పాటించాల్సిన నియమనిబంధనలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులకు ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు సహకరించాలన్నారు. ఎన్నికల నియమనిబంధనలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలన్నారు. నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా శిక్షార్హులవుతారన్నారు. ఎన్నికల నిబంధనలకు లోబడి తమ కార్యకలాపాలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు బాబురావు, అసిస్టెంట్ ఎన్నికల అధికారి సైదులు, ఎన్నికల్లో పోటీచేసే 14మంది అభ్యర్థులు, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మితే నట్టేట మునిగినట్టే

## దొంగ మొక్కులు మొక్కుతున్న కాంగ్రెస్‌ను నమ్మవద్దు

## తెలంగాణ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతుంది సిఎం కెసిఆర్

## రామగుండంలోని ప్రతి ఆడ పడుచు ఆరోగ్యంగా ఉండాలి

## రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సిఎం కెసిఆర్ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తూ, పేదల పాలిట దేవుడిగా నిలిచారని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం 47వ డివిజన్ అడ్డగుంటపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై మాట్లాడారు. ఎన్నికలు రాగానే దొంగ మొక్కులు మొక్కుతూ లేని పోని వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మాటలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మితే మన జీవితాలు బుగ్గిపాలవుతాయని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సంక్షేమ అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రాన్ని నిలిపిన కెసిఆర్‌కు, బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు ప్రజలను మోసం చేయడానికి మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆయా పార్టీల కుళ్ల కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సిఎం కెసిఆర్ గొప్ప ఆలోచనతోనే రాష్ట్రంలో అన్ని వర్గాలు సంక్షేమ బాటలో ముందుకు సాగుతున్నాయని అన్నారు. తనను నమ్మించి నన్ను గెలిపించిన రామగుండం ప్రజానీకం ఆరోగ్యం కోసం జిల్లాలో ఏర్పాటు కావాలి ్సన మెడికల్ కాలేజీను రామగుండంలో ఏర్పాటు అయ్యేలా కృషి చేశానని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. రామగుండం నియోజక వర్గంలోని ప్రతి ఆడ పడుచు ఆరోగ్యంగా ఉండాలని, అందుకు అనుగుణంగానే ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలతా అరిగోస పడ్డారని, వారిని నమ్మితే గోస పడుతామని, మోసపోతామని అన్నారు. తెలంగాణ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్న సిఎం కెసిఆర్‌కు ప్రజలందరూ అండగా ఉండాలని అన్నారు. సిఎం కెసిఆర్ రుణం తీర్చుకోవాలని, ముచ్చటగా మూడవ సారి కెసిఆర్‌ను సిఎం చేయాలని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలందరూ ఆశీర్వాదం అందించాలని అన్నారు. ఈ నెల 18వ తేదీన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మంత్రి కెటిఆర్ రోడ్ షోలో ఈ ప్రాంత ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జక్కుల తిరుపతి, మేకల సమ్మయ్య యాదవ్, సింహాచలం రత్నాకర్, ముప్పిడి సత్యప్రసాద్, మోహిద్ సన్ని, మేకల అబ్బాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, స్వప్న తదితరులున్నారు.





# పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరిన టిబిజికెఎస్, హెచ్ఎంఎస్ నాయకులు

## సింగరేణి కార్మికులకు అండగా ఉంటాను: రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

జిడికె 1వ ఇంక్లయిన్‌కు చెందిన టిబిజికెఎస్, హెచ్ఎంఎస్ నాయకులు రాదండి బాలయ్య, సారయ్య, సర్దార్ సింగ్, సంతోష్ రెడ్డి, బద్రు, రాము, సమ్మిరెడ్డిలతోపాటు దాదాపు 150 మందికి పైగా సింగరేణి కార్మికులు బుధవారం రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధర్మంపై ధర్మరం గెలవాలని, ఈ ప్రాంతం అభివృద్ధి కావాలని, కాంగ్రెస్ పార్టీలో చేరిన టిబిజికెఎస్ నాయకులకు, సింగరేణి కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 25 సంవత్సరాలుగా ఈ ప్రాంత బిడ్డగా పోరాటం చేస్తున్నానని అన్నారు. సింగరేణి కార్మికులు మాట ఇచ్చే మాట నిలబెట్టుకుంటారని తెలిపారు. సింగరేణి ప్రైవేట్ పరం చేయడానికి మద్ధతు తెలిపిన పార్టీలు నాటకాలు ఆడుతూ మళ్లీ ఓట్ల కోసం వస్తున్నారని, వారికి బుద్ధి చెప్పే సమయం వచ్చిందని అన్నారు. సైనికుడిగా ఇచ్చిన గౌరవం సింగరేణి కార్మికులకు ఇచ్చే విధంగా చేస్తామని అన్నారు. ఆదాయ పన్ను మినహాయింపు చేస్తామని, సొంతింటి కళ నెరవేరుస్తామని, మారు పేర్ల సమస్యను కూడా పరిష్కరిస్తూ, కార్మికుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకు రాలేదని అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి మీ సమస్యలపై ప్రశ్నించే గొంతుగా ఉంటానని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ చేరికలు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు ఉన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలి

## అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులుకలగకుండా సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. 17శాతం లోపు తేమ, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్ధతు ధరపై కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సిఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు సిఎంఆర్ డెలివరీ గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని, నిర్దేశిత సమయంలో లక్ష్యాలు చేరుకొని రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. వానాకాలం పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వానాకాలం 2023-24 ధాన్యం కొనుగోలు సమయంలో రైస్ మిల్లర్లు ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం దించుకోవాలని, నాణ్యత పేరుతో ఎటువంటి కోతలు విధించవద్దని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# బొగ్గు తరలింపు అసలు పాత్రాదారులు ఏమయ్యారు

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

మండలంలోని బసంతనగర్ రాఘవాపూర్ రైల్వే స్టేషన్ కేంద్రంగా సింగరేణి బొగ్గు అక్రమ రవాణా విషయంలో అసలు పాత్రదారులు కనుమరుగు అయ్యారనేటువంటి ఆరోపణలు ఉన్నాయి. గోదావరిఖని సింగరేణి జిడికె 11 నుంచి కర్ణాటక రాష్ట్రంలోని థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు రవాణా అవుతుంటుంది. రాఘవాపూర్ రైల్వే స్టేషన్ కేంద్రంగా ఇక్కడ వ్యాగెన్ లోడింగ్ పాయింట్ ఏర్పాటు చేశారు. సింగరేణి నుంచి టిప్పర్ల ద్వారా వస్తున్న బొగ్గును అన్‌లోడ్ చేసి, వ్యాగెన్‌లోకి లోడింగ్ చేసి కర్ణాటకలోని పవర్‌ప్లాంట్‌కు పంపిస్తారు. గత రెండుసంవత్సరాల పైగా బొగ్గు రవాణా రాఘవాపూర్ రైల్వే స్టేషన్ కేంద్రంగా నడుస్తుంది. గత ఆదివారం జిడినగర్‌కు చెందిన హసన్ అనే వ్యక్తి బొగ్గు అక్రమంగా ఇటుక బట్టిలకు తరలిస్తూ పట్టుబడ్డాడు. కానీ గోదావరిఖని ఎస్అండ్‌పిసి సెక్యూరిటీ కాంట్రాక్టర్ నర్సింగ రావుపై, లారీ డ్రైవర్ కార్తీక్‌పై ఫిర్యాదు చేయడంతో పెద్దపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ విషయంలో అసలు పాత్రదారులు వేరే ఉన్నారు అనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి సంస్థకు చెందిన కొంత మంది బయటి వ్యక్తులతో చేతులు కలిపి టిప్పర్ల ద్వారా వస్తున్న బొగ్గును ఇటుక బట్టీలకు అమ్ముకుంటున్నారు. మరి పోలీసులు కేసు నమోదు చేసిన వారిలో పట్టుబడ్డ వారిని వదిలేసి, కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేశారని కాంట్రాక్టర్ ఆరోపిస్తున్నారు.

# తనిఖీలలో జప్తు చేసిన కోటి 51లక్షల 16వేల 860 రూపాయయల్లో

## కోటి 9లక్షల 16వేల 860 రూపాయల విడుదల

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 51లక్షల 16వేల 860 రూపాయల్లో, కోటి 9లక్షల 16వేల 860 రూపాయలు విడుదల చేసినట్లు కలెక్టర్ ముజమ్మిల్ కాన్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ కాన్ ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు కోటి 51లక్షల 16వేల 860 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ, కోటి 9లక్షల 16వేల 860 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించినందు 42లక్షల రూపాయల నగదు విడుదల చేయలేదని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సివిజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 137 ఫిర్యాదు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటి వరకు 1339 ఫిర్యాదు వచ్చాయని, వాటిని పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు.

# ఆగమై ఓటేస్తే గోసపడతాం..

## సంక్షేమానికి పెద్దపీట వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం.. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



కమలాపూర్, ప్రభాత వార్త: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్, బిజెపి చెప్పే అబద్దాలను నమ్మి ఆగమై ఓటేస్తే రానున్న కాలంలో గోస పడక తప్పదని హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బుధవారం కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి, అంబాల, ఉప్పరపల్లి, ఉప్పల్ గ్రామాలలో పర్యటించిన ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బిఆర్ఎస్ పార్టీ అధినేత చావు నోట్లో తలబెట్టారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ప్రజలు ఏ విధంగా బాధపడకూదని ఎన్నో రాత్రులు కష్టపడి పేదల సంక్షేమం కోసం ఆలోచించి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల గుండెల్లో సుస్థిర స్థానం పొందరన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు సిఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు మన పరిస్థితి ఎలా ఉండేదని, ఇప్పుడు అభివృద్ధి సంక్షేమంలో ఎలా ఉన్నాము మీరే ఆలోచన చేయాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటు వేసి గెలిపిస్తే తెలంగాణ పాలన ఢిల్లీకి వెళ్తుతుందని, మరోసారి తెలంగాణ ప్రజలు ఢిల్లీ చేతుల్లో బానిసలు అవుతారని అన్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రం అంధకారంలోకి పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని, రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు ఒక లక్ష వరకు రైతు రుణమాఫీ, రెండువేల పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ గ్రామాలలో వాడవాడలా సిసి రోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా మిషన్ భగీరథ పథకాలు ప్రవేశపెట్టి త్రాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని, నూతన మేనిఫెస్టో విడుదల చేయడంతో అన్ని వర్గాల ప్రజల నుండి స్పందన వస్తోందని అన్నారు. రైతుల కోసం ఎకరానికి రూ. 16వేల రైతుబంధు, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకంతో 3వేల రూపాయలను ఇవ్వనుందని, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కుటుంబ భీమా పథకాన్ని, వికలాంగులకు రూ. 4వేల నుండి 6వేల పింఛన్ పెంచడం జరిగిందన్నారు. రైతులకు 19వేల కోట్ల రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు సిఎం కేసీఆర్ అని తెలిపారు. ఒకే ఒక్క అవకాశం కల్పిస్తే 1000 కోట్లతో హుజురాబాద్ అభివృద్ధి చేస్తానని అన్నారు. గత 15 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో నియోజకవర్గ ప్రజలతోనే ఉంటున్నామని ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో తాను కూడా భాగస్వామిని అవుతూ అభివృద్ధిలో పాలుపంచుకుంటానని పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గత 20 సంవత్సరాల నుంచి ఇక్కడ ఒకే అభ్యర్థికి అవకాశం ఇచ్చారని అయినా ఇక్కడ అభివృద్ధి జరగలేదని అన్నారు. కౌశిక్ రెడ్డికి కుటుంబ విలువలు బాగా తెలుసునని అని, అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని తన కుటుంబం మాదిరిగా చూసుకుంటారని అన్నారు. మీ కుటుంబంలో ఒక ఆడబిడ్డగా నా కొంగు చాపి బిక్షం అడుగుతున్న ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. అనంతరం ఒక్కో మహిళకు బొట్టు పెడుతూ ఓటు వేయాలని కోరారు. దీంతో అక్కడున్న మహిళలంతా మద్దతు పలికి తప్పక ఓటేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మ గౌరవం పెంచింది సిఎం కేసీఆర్

### మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త: దళితుల ఆత్మ గౌరవం పెంచింది తెలంగాణ సిఎం కేసీఆర్ అని మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ.... దేశంలో పేదవారు దళిత జాతులు అని తెలుసుకుని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని సిఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసి ప్రతి దళిత కుటుంబానికి రూ. 10 లక్షలు ఇచ్చారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి దళిత కుటుంబానికి రూ. 10 లక్షలు అందజేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన కొనియాడారు. ఈ నెల 17న జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని, ఆ సభకు అన్ని దళిత కుటుంబాలు కుటుంబ సభ్యులం అందరం కలిసి వస్తాయని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పొడేటి రామస్వామి, టిజిపిప చైర్మన్ అంబాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్, బిఆర్ఎస్ నాయకులు మంద రాజేష్, అంబాల రాజు, వంశీ, రాంచంద్రమౌళి పాల్గొన్నారు.



# రేవంత్‌రెడ్డి వాహనం తనిఖీ

గంభీరావుపేట, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వాహనాన్ని బుధవారం పోలీసులు తనిఖీ చేశారు. కామారెడ్డి నుండి సిరిసిల్ల వైపు వెళ్తున్న రేవంత్‌రెడ్డి వాహనాన్ని గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల తనిఖీలో భాగంగా రేవంత్‌రెడ్డి వాహనంతో పాటు వెంబడి వచ్చిన వాహనాలను సైతం తనిఖీ చేశారు. తనిఖీలలో చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటింటికి ఆరు గ్యారంటీలను ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా జమ్మికుంట మండలంలోని నగురం గ్రామంలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబును గెలిపించాలని ప్రచారం చేశారు. తెలంగాణలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రణవ్ బాబు చేతి గుర్తుకి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, నాయకులు ఏబూషి అజయ్, బిజిగిరి శ్రీకాంత్, ఇటుకాల గణేష్, పచ్చిమట్ల భాను, పొనగంటి కార్తీక్, ఆకుల సాయి, మోతే శంకర్, చెరుకు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్‌లో ముగ్గురు నామినేషన్ల ఉపసంహరణ..

### ఎన్నికల బరిలో 22మంది.. రెండు ఈవిఎంలు అవసరమంటున్న నిపుణులు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలో నామినేషన్లు, ఉపసంహరణ ఘట్టం బుధవారం ముగియడంతో చివరి రోజున ముగ్గురు అభ్యర్థులు వారి నామినేషన్లను స్వచ్ఛందంగా విరమించుకున్నారు. విరమించుకున్న వారిలో పైడిపల్లి అంజయ్య (స్వతంత్ర్య అభ్యర్థి), కొత్తూరి రమేష్ (స్వతంత్ర్య అభ్యర్థి), బండి శ్రీనివాస్ (స్వతంత్ర్య అభ్యర్థి)లు ముగ్గురు ఉప సంహరించుకోవడంతో ఇక ఎన్నికల బరిలో 22మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు తెలిపారు. 22మంది అభ్యర్థులలో నాలుగు పార్టీల అభ్యర్థులు ప్రధానంగా పోటీ పడుతున్నప్పటికి నియోజకవర్గంలో మూడు పార్టీల మధ్యన పోటీ ఉంటుందని, రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, బిఎస్పి పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూకుడుగా ఉన్నప్పటికి ప్రధానంగా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల మధ్యనే త్రిముఖ పోటీ జరుగనుందని మేధావి వర్గాలు పేర్కొంటున్నాయి. పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య ఎక్కువ ఉండడంతో రెండు ఈవిఎంలు అవసరముంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## కాంగ్రెస్ లో చేరికలు....

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: మంగళవారం రాత్రి మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె ప్రభాకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అలాగే జమ్మికుంట మండలంలోని వావిలాల, గోపాలపురం, నాగంపేట గ్రామాలకు చెందిన సుమారు వంద మంది యువకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర రావు, ఎర్రబెల్లి తిరుపతి రావు, దొండపల్లి గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు వీరేశలింగం, ఐలాపురం హరీష్, మామిడి రాజేష్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, సదానందం, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఎన్నికల బరిలో

# 53మంది అభ్యర్థులు

### - 19మంది నామినేషన్ల ఉపసంహరణ

ప్రభాతవార్త ప్రతినిధి జనగామ : తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో జరిగే ఎన్నికలకు మొత్తం 99మంది నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం జరిగిన నామినేషన్ల తిరస్కరణలో మొత్తం 27మంది అభ్యర్థులు తిరస్కరణకు గురి కాగా, 72మంది అభ్యర్థులు అర్హత కలిగి ఉండగా, బుధవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణ గడువులో మొత్తం 19మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా 53మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారులు తెలియచేశారు. బుధవారం జరిగిన నియోజకవర్గాల వారిగా నామినేషన్ల ఉపసంహరణ వివరాలు ఇలా ఉన్నాయి.. జిల్లాలోని మూడునియోజకవర్గాలలో భాగంగా జనగామ నియోజకవర్గానికి మొత్తం నామినేషన్ అభ్యర్థులు 32మంది నామినేషన్లు దాఖలు చేయగా స్క్రూటినీలో భాగంగా 5నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 27మంది అర్హత కలిగి ఉండగా నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా బానోతు భాస్కర్, బొమ్మకంటి రమేష్, లాల్‌సాహెబ్ మహమ్మద్, అంకిళ్ల శంకర్, సీసా శ్రీధర్, చెవిటి అర్జున్, నిర్మల సత్య నారాయణ, ఎర్రి మహిపాల్‌రెడ్డి లు వారి నామినేషన్లను ఉప సంహ రించుకోగా 19మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అదేవిధంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మొత్తం నామినేషన్ అభ్య ర్థులు 28మంది నామినేషన్లు దాఖలు చేయగా తిరస్కరణలో 5గురిని తొల గించగా మిగతా 23మంది అర్హత కలిగిన అభ్యర్థులుగా గుర్తించగా, నామినేషన్ల ఉపసంహరణలో ముంజ్రాతి మౌనిక, ఎద్ల వినయ్‌కుమార్, జిలకర విజయరాజ్, మారపాక రమేష్ వారి నామినేషన్లను ఉపసంహరించుకోగా 19మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మొత్తం 39మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో 17మంది అభ్యర్థులను స్క్రూటినీలో తొలగించగా అర్హత కలిగిన అభ్యర్థులుగా 22 మందిని గుర్తించగా నామినేషన్ల ఉప సంహరణలో భాగంగా ఏడుగురు అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకోగా 15మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు.

# నల్లగొండ బరిలో 31 మంది అభ్యర్థులు

**ఐదుగురు అభ్యర్థులు ఉపసంహరణ**

**బరి నుండి తప్పుకున్న బిఎస్‌పి అభ్యర్థి కోమటిరెడ్డి సాయితేజరెడ్డి**

**12మంది ఆయా పార్టీల అభ్యర్థులు**

**19 మంది స్వతంత్రులు పోటీలో**

**నల్లగొండ అర్బన్, నవంబర్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నల్లగొండ నియోజకవర్గంలో 31 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించగా సోమవారం రోజు జరిగిన స్క్రూటినిలో 3 మంది తిరస్కరణకు గురయ్యారు. నామినేషన్లకు ఉపసంహరణకు చివరి రోజైనా బుధవారం కావడంతో బిఎస్‌పి పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేసిన కోమటిరెడ్డి సాయితేజరెడ్డి ఎన్నికల బరి నుండి తప్పుకున్నారు. కోమటిరెడ్డి సాయితేజరెడ్డి మంగళవారం భువనగిరి ఎంపి, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో చర్చలు జరిపిపోటీ నుండి తప్పుకున్నట్లు తెలుస్తున్నది. స్వతంత్ర అభ్యర్థులు కొండేటి మల్లయ్య, రేకల సైదులు, నందదీపం వేణుమాధవ్, వడ్డేబోయిన సైదులు పోటీ నుంచి విరమించుకోగా 31మంది బరిలో నిలిచారు.వీరిలో 12 మంది జాతీయ, రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు, 19 మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈసారి మొత్తం 31 మంది బరిలో నిలిచారని ఆర్‌డిఓ రవి తెలిపారు.

**వారి వివరాలు ....**

జాతీయ,రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి అభ్యర్థులు కంచర్లభూపాల్‌రెడ్డి బిఆర్ఎస్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్, మాదగాని శ్రీనివాస్‌గౌడ్ బిజెపి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి సిపిఎం, కంచర్ల ఆనంద్‌రెడ్డి అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ, దేశగాని గోపాలస్వామి జనతా కాంగ్రెస్, చెడుబుద్ది రమేష్ ప్రజాఏక్తాపార్టీ, తవిటి సంతోష్ నవరంగ్‌కాంగ్రెస్ పార్టీ,పగడాల బిక్షపతి భారత చైతన్య యోజన పార్టీ, పిల్లిరామరాజు యాదవ్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, పుల్లెంల శంకరయ్య ధర్మసమాజ్ పార్టీ, మెరుగు వెంకటేశ్వర్లు యుగతులసి పార్టీ.

**స్వతంత్రులు....**

నూని కోటి, కందిమల్ల భాస్కర్, గూడపూరి సంజీవ, గండికోట వెంకటలక్ష్మణ్, గుంటోజు వెంకటాచారి, చొల్లేటి ప్రభాకర్, చింతకింది స్వామి కుమార్, జనిగల రాములు, తన్నీరు యాదయ్య, పుట్టబత్తుల సైదులు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, మహమ్మద్ మజీద్, మారం వెంకట్‌రెడ్డి, మహమ్మద్ నజీర్, గోలి సైదులు, వల్కి క్రాంతికుమార్, సయ్యద్ అఫ్రోజ్, సూరారపు పరమేష్, సోమవరపు సత్యనారాయణలు ఎన్నికల బరిలో నిలిచారు.

**నకిరేకల్ బరిలో 23 మంది అభ్యర్థులు**

చిట్యాల, నవంబర్ 15, ప్రభాతవార్త: నకిరేకల్ అసెంబ్లీ స్థానానికి 31 నామినేషన్లు నమోదుకాగా, అందులో 8మంది బుధవారం నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. 23 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఉపసంహరించుకున్న అభ్యర్థులు రేకల సైదులు, కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించిన దైద రవీందర్, బీసేని జానయ్య, చెరుకుల నరేష్, బీసేని లక్ష్మయ్య, పెరికవెంకటేశ్వర్లు, చెరుపల్లి రామలింగయ్య, కడియం సుహాసినిలు నామినేషన్‌లు సంహరించుకున్నారు.



నల్లగొండ ఎంపి, మాజీ పిసిసి అధ్యక్షులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బిజెపి నుంచి చల్లా శ్రీలతారెడ్డి, సిపిఎం నుంచి మల్లు లక్ష్మి, బిఎస్‌పి నుంచి రాపోలు నవీన్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘులతో పాటు 18 మంది ఇండిపెండెంట్లు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భాగంగా హుజూర్‌నగర్ అసెంబ్లీకి రంగంలో నిలిచారు.

## హుజూర్‌నగర్ బరిలో 24 మంది

**5 నామినేషన్ల తిరస్కరణ.. 11 మంది ఉపసంహరణ**

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల బరిలో 24 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. హుజూర్‌నగర్ అసెంబ్లీ స్థానానికి ప్రధాన పార్టీల అభ్యర్థులతో కలుపుకొని మొత్తం 40 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఇందులో అసంపూర్తిగా ఉన్న 5గురుఅభ్యర్థుల నామినేషన్లు పరిశీలనలో తిరస్కరణకు గురయ్యాయి. మంగళవారం ఒక అభ్యర్థి, నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు 10 మంది అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకొని పోటీనుంచి తప్పుకున్నారు. ఉపసంహరణ చేసుకున్న వారిలో సపావట్ మధు, సోమగాని నరేందర్‌గౌడ్, కుక్కడపు వెంకటేశ్వర్లు, జాజుల శ్రీనాథ్, తండు ఉపేందర్, గంగిరెడ్డి కోటిరెడ్డి, మోర్తాల వెంకటరెడ్డి, యారవ సురేష్, లింగం కృష్ణ, పసుపులేటి వీరయ్య, పెండెం వెంకటేశ్వర్లు ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మొత్తం 24 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్ నుంచి ప్రస్తుత శాసనసభ్యుడు శానంపూడి సైదిరెడ్డి, కాంగ్రెస్‌నుంచి

## కూలీలకు ఎన్నికల డిమాండ్

**ఏ పార్టీ అయినా పర్వాలేదు... కూలీ ఇస్తే సరే**

**సాగు పనులకు కొరత**



**నల్లగొండ అర్బన్, నవంబర్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు పేద ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి. నామినేషన్ల ప్రక్రియ ముగిసి, ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు ఖరారు కావడంతో ప్రచారం ఊపందుకుంది. ప్రధాన రాజకీయ పార్టీల ఓటరు ఆకట్టుకునేందుకు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. ప్రచారాలకు తక్కువ మందితో వెళితే చూసేవారిలో బలహీనమవుతాం అనే ఉద్దేశంతో ఖర్చుకు వెనపడకుండా డబ్బులు ఇచ్చి మరి జనాలను తరలిస్తున్నారు. దీనికై ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాలకు జనసమీకరణలో నిమగ్నమయ్యారు. నల్లగొండ నియోజకవర్గంలో నల్లగొండ పట్టణంలో నిర్వహించే ఎన్నికల ప్రచారానికి గ్రామాల నుండి జనాలను తరలించి విధంగా ఆయా గ్రామాలలో ఆయా పార్టీలకు తక్కువ జనాభా ప్రచారం చేస్తే బాగుండదని ఉద్దేశంతో వేరే ప్రాంతాల నుండి ప్రచారం చేపిస్తున్నారు దీంతో పట్టణాలు గ్రామాలు ఎన్నికల కోలాహలంతో వాహనాల రద్దీతో రోడ్లన్నీ జనాలతో కిక్కిరిసి పోతున్నాయి. ప్రచారంలో వ్యవసాయ కూలీలు నిరుద్యోగులు, విద్యార్థులు పాల్గొంటుండగా ఇతర రాష్ట్రాల కూలీలు కూడా వచ్చి ఉపాధి పొందుతున్నారు. ఏపార్టీకి సంబంధం లేకుండా ఎవరు పిలిస్తే వారి ప్రచారంలో పాల్గొంటున్నారు. డబ్బుతో పాటు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తున్నారు. ఇక ఎన్నికల పుణ్యమా అని ఉపాధి కూలీలకు నిరుద్యోగులకు చేతినిండా పని దొరికినట్లయింది. ప్రచారంలో పాల్గొనేవారికి రోజుకు అభ్యర్థి రూ. 500 ఇస్తుంటే మధ్యవర్తులైన నాయకులు కూలీలకు రూ.200 ఇస్తున్నారు. వేరొక ప్రధాన పార్టీ ఇంతకు డబుల్ ఇచ్చి ఎక్కువ కూలీలను సమకూరుస్తున్నారు. దీంతో మధ్యవర్తులకు చేతినిండా పని ఎక్కువ మొత్తంలో సంపాదన సంపాదించుకుంటున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ బిజెపి,బిఎస్‌పి ఇలా ప్రధానపార్టీల బలనిరూపణకోసం వినియోగించుకుంటున్నారు. మరికొందరు ప్రచారానికి రావడం పోవడం ఎందుకని స్వగ్రామాలను సొంత ప్రాంతాలకు వెళ్ళకుండా పట్టణ ప్రాంతాలలోని ఉంటూ డబ్బులను సంపాదించుకొంటున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ పనులకు కూలీల కొరత నెలకొంది. గ్రామాలలో పత్తి వేరుటకు కూలీలు లేకపోవడంతో పత్తి మసకబారుతుంది. దీనితో రైతులు లబోదిబోమంటున్నారు. ఆదే విధంగా వరి పంటలు కోసి ధాన్యం ఆరబెట్టుటకు కూలీలు దొరకకపోవడంతో కుటుంబ సభ్యులు శ్రమిస్తున్నారు.

## జిల్లాలో 32 నామినేషన్లు ఉపసంహరణ

**-పోటీలో 92మంది అభ్యర్థులు**

ప్రభాతవార్త సూర్యాపేట: జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 32మంది అభ్యర్థులు తమ నామినేషన్లను బుధవారం ఉపసంహరించుకున్నట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. ముందుగా 154మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా 30 నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. 32మంది ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం పోటీలో 92మంది అభ్యర్థులు ఉన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 11మంది అభ్యర్థులు, కోదాడ నియోజకవర్గంలో ఇద్దరు, సూర్యాపేట నియోజకవర్గంలో 12మంది, తుంగతుర్తి నియోజకవర్గంలో ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా, 92మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. త్వరలో స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థుల ఎన్నికల ప్రచార సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఆయన తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

**-రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు**



**భువనగిరి ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులకు సకాలంలో డబ్బులు వారి అకౌంట్‌లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ.భాస్కరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కొలనుపాక, ఆలేరు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లకు పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించాలని, ట్యాబ్ ఎంట్రీలు వెంటనే నమోదు చేయాలని, రైతుల ఖాతాలలో సకాలంలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల నుండి మిల్లర్లకు ధాన్యం తరలించి మిల్లులలో సకాలంలో అన్లోడ్ చేయించాలని ఆదేశించారు. ఇప్పటివరకు 293 కొనుగోలు కేంద్రాల ద్వారా 10,882 మంది రైతుల నుండి 1,10,872 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 78 కోట్ల 97 లక్షలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ విత్‌డ్రా చేసుకున్న పటేల్ రమేష్‌రెడ్డి

**రాబోయే ఎన్నికల్లో ఎంపీగా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చిన అధిష్టానం**




**సూర్యాపేట, నవంబర్ 15, ప్రభాతవార్త :** గతంలో సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ వస్తుందని ఆశించి పార్టీకి ఎనలేని సేవ రమేష్‌రెడ్డి చేశారు. అధిష్టానం పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేయడం జరిగింది. దీంతో అధిష్టానం నాయకులు బుధవారం పటేల్ రమేస్‌రెడ్డిని బుజ్జగించారు. నామినేషన్ విత్‌డ్రాకు వెళ్లకుండా పటేల్ రమేష్‌రెడ్డి, మల్లు రవిని అడ్డుకున్న అనుచరులు, మల్లు రవిపై దాడికి యత్నించిన రమేష్‌రెడ్డి వర్గీయులు, నామినేషన్ విత్‌డ్రా అనంతరం టైం బాగా లేదంటూ కన్నీటి పర్యంతమైన రమేష్‌రెడ్డి.

# పల్లె దావఖానలో ప్రజలకు అందని వైద్యం

## -వార్త ఎఫెక్ట్

### -స్పందించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ కృష్ణ కుమారి
### -శాఖ పరంగా ఏఎన్ఎంకు మెమో జారీ

చింతపల్లి ప్రభాతవార్త:

చింతపల్లి మండలం విటీ నగర్ పిహెచ్సి పరిధిలోని పోలేపల్లి పల్లె దావఖానాలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం సమయపాలన పాటించ కుండా తన విధులను సక్రమంగా నిర్వర్తించకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రశ్నించిన ప్రజలపై వితండవాదం చేస్తున్న ఏఎన్ఎంపై బుధవారం ప్రభాత వార్త పత్రికలో "పల్లె దావఖానలో ప్రజలకు అందని వైద్యం" అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ కుమారి స్పందించారు. బుధవారం పోలేపల్లి సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఏఎన్ఎంకు మెమో జారీ చేయాలని విటీ నగర్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీ



కృష్ణను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, దావఖనకు వచ్చే రోగుల పట్ల సత్ప్రవర్తన లేకుండా నాణ్యమైన వైద్యం అందించని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వారి వెంట విటీ నగర్ వైద్యాధికారి వంశీ కృష్ణ, హెచ్ఈఓ వివి చారి, దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆఫీస్ హెచ్ఈఓలు కృష్ణ స్వామి, ఖలీల్, సూపర్‌వైజర్ అమృతమ్మ ఉన్నారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుటకు అందరు సహకరించాలి

- శాంతియుతంగా ఎన్నికలు జరుపుకోండి
- గ్రామాల్లో పోలీస్ నిఘా పటిష్టంగా ఉంటుంది
- అవాంఛనీయ సంఘటనలకు కారణమైన వారిపై కఠిన చర్యలు ఉంటాయి

చింతలపాలెం నవంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని ఆయా రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజలకు కోదాడ డీఎస్పీ ప్రకాష్‌యాదవ్ సూచించారు. రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎని ్నకల దృష్ట్యా బుధవారం మండల పరిధిలోని తమ్మవరం గ్రామంలో సమావేశం నిర్వహించారు. అంతకుముందు పోలీస్ కేంద్ర బలగాలతో గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ సమస్యాత్మక పోలింగ్ కే ంద్రాల్లో కేంద్ర బలగాలు, పోలీసు లతో నిఘా పటిష్టం చేస్తామని ప్రజలు ఎలాంటి భయాందోళనలకు ప్రలో భాలకు గురవ్వకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు



కోవాలన్నారు. సమస్యాత్మక అతి సమస్యాత్మక గ్రామాలైన తమ్మవరం, పీక్లానాయక్ తండా, కిష్టాపురం, నక్కగూడెం, చింతలపాలెం, గుడిమలా ్క పురం గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంటున్నారు. అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వీటినిప్రజలు గమనించి సజావుగా ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని కోరారు. కోదాడ రూరల్, సిఐ రామకృష్ణరెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్‌కమలాకర్, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు హాజరయ్యారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల కేంద్రంలోని హరాహరిసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లపాటి శ్రీనివాస్ కుమారుడు మారుతి జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ .. తన కుమారుడి జన్మదినం సంద ర్భంగా అయ్యప్ప దీక్షాధారులకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అయ్యప్ప స్వామి దీవెనలు తమ కుమారుడు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు నల్లపాటి ప్రమీల, ఆయల కమిటీ సభ్యులు, మాలదారులు పాల్గొన్నారు.

## ఆకాశ దీపోత్సవం

నడిగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:

కార్తీక మాసంలో భాగంగా నడిగూడెం, సిరిపురం, రత్నావరం గ్రామాల్లోని శ్రీకోదండరామస్వామి ఆలయాల్లో ఆకాశ దీపోత్సవ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భకు_లు ఆలయాలను సందర్శించి వత్తులు వెలగించారు. ఆకాశ దీపోత్స వంలో నూనెను వేసి కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులైయ్యారు. కార్తీ_క మాసంలో దీపానికి అధిక ప్రాధాన ్యత ఇస్తారు. ఈ క్రమంలోనే నెల రోజుల పాటు ఆకాశ దీపోత్స వాన్ని నిర్వహిస్తుండటంతో భక్తులు పాల్గొని భక్తి పారవశ్యాన్ని చాటు కుంటున్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

# తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు

- దళితులను అవమానిస్తే సహించం
- దళితులు ఆర్థికంగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- దళితబంధు పథకం పొందిన ప్రతి లబ్ధిదారుని కుటుంబం సంతోషంగా ఉంది



**చింతలపాలెం నవంబర్ 15 ప్రభాతవార్త**కిష్టాపురం గ్రామంలో దళితులకు ఇచ్చిన దళితబంధు పథకంలో కమీషన్లు తీసుకున్నారని అవతవకలు జరిగాయని తప్పుడుప్రచారాలు చేస్తే సహించేదిలేదని కిషా ్టపురం ఎస్సీ కాలనీ బిఆర్ఎస్ పార్ ్టీ నాయకుడు దేవపంగు ఆరోను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభు ్నతి కోసం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్ ్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కిష్టాపురం గ్రామంలోని 67 ఎస్సీ కుటుంబాలకు దళితబంధు పథకం ఇచ్చారన్నారు. జడ్పిటిసి చింతారెడ్డి చంద్రకళ సైదిరెడ్డి నిష్పక్షపాతంగా కమీషన్లకు కక్కుర్తి పడకుండా లబ్ధిదారుడు ఎంపిక చేసుకున్న యూనిట్‌కు రూ.10లక్షలు అందేలా కృషి చేశారన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు ఒక్కో లబ్ధిదారుని వద్ద రూ.3లక్షలు కమీషన్ తీసుకున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయాలు చేయవద్దని హెచ్చరించారు. కేవలం ఓటుకు మాత్రమే దళితులను ఉపయోగించుకున్నారని, ఓటమి భయంతో తప్పుడు ప్రచారాలు, మోసపు మాటలు చెప్పడం సరికాదని హెచ్చరించారు. దళితులను కించ పరిచే విధంగా నీచపు రాజకీయాలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ నాయకులు, పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం

నడిగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:



మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరి పాలన దినోత్స వం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. వివిధ పోస్టులల్లో విద్యార్థులు చక్కగా విధులను నిర్వహించారు. ముగింపు సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవ ప్రాధాన్య తను తెలిపారు. విద్యార్థులు చక్కగా పాఠాలను బోధించడాన్ని చూసి అభినందించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించుకునేందుకు కృషి చేయాలన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధాయులు రామదాసు, ఉపాధ్యాయులు శారద, నాగలక్ష్మి, సునీతకుమారి, చిన్నప్ప, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన సిపిఎం నాయకులు

నడిగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:



మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు ముస్కు వెంకయ్య సంతాప సభ బుధవారం పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ వెంకయ్య మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. మండలంలో పార్టీ పటిష్టతకు ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోరట్ల శ్రీనివాస్, వెంకటనారాయణ, వినోద్, ప్రసాద్, శ్రీను, వీరస్వామి, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## మలయ్యయాదవ్ గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మునగాల ప్రభాతవార్త:



బుధవారం కలకోవ గ్రామంలో కోదాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుకై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మల్లయ్య యాదవ్ అహర్నిశలు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకొని నిత్యం ప్రజల కోసం పాటుపడిన నాయకుడు కోదాడ నియోజక వర్గంలో భారీ మెజారిటీతో గెలవాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బీసీ యువజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వీరబాబు, మండల బీఆర్ఎస్ నాయకులు గన్నా నర్సింహారావు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు మునగలేటి వీరబాబు, తొండల లింగయ్య, పనస వీరయ్య, అమరగాని వీరభద్రం, ముదిగొండ సైదులు, పనస శ్రీను, మామిడి మైసయ్య, తొండల ఉపేందర్, అనంతు శ్రీనివాస్, మునగలేటి నాగయ్య, మునగలేటి శేఖర్, కుక్కడం సైదులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని తరలించాలి

మాడ్గులపల్లి/వేములపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:

ఐకెపి సహకార సంఘాల ఆధ్వర ంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన ధాన్యాన్ని సత్వరమే కాంటాలు వేసి మిల్లులకు తరలించారని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కాంటాలు వేగవ ంతం చేయాలని జిల్లా పౌర సరఫ రాలశాఖ అధికారి వెంక టేశ్వర్లు అధికారులను ఆదేశి ంచారు. బుధ వారం మాడ్గులపల్లి మండలం భీమ నపల్లి , ఆగా మెతూ ్కరు, మాడు ్గలపల్లి, బొమ్మకల్లు, వేములపల్లి మం డలం సల్కునూరు తదితర గ్రామా లలో ఐకెపి, పిఏసిఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు నిల్వ ఉంచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు కల్పిస్తున్న గిట్టుబాటు ధర, తదితర విషయాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం దిగుమతి విషయంలో రైస్ మిల్లరు ్ల కొర్రీలు పెట్టకుండా సహకరించాలన్నారు. రైతులు తీసుకవచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటాలు వేసి మిల్లులకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో రైతులు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌక ర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం దిగుమతి విషయంలో మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చ ర్యలు తీసుకుంటామని హె చ్చ రించారు. కాంటా వేసిన ధాన్యాన్ని ఎ ప్పటికప్పుడూ మిల్లర్లకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో డిట ిసిఎస్ జావిద్, ఎపియం నిజామోద్దీన్, సిసి నాగయ్య, సహకార సంఘం అధికారులు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగంపై అవగాహన సదస్సు

మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త

ప్రస్తుత సాధారణ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఓటుహక్కు వినియోగంపై ఓటర్లను చైతన్యపర్చేందుకు గాను ఈనెల 16న కేంద్ర ప్రభుత్వ ప్రసార సమాచార మంత్రితత్వశాఖ అధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా క్షేత్రప్రచార అధికారి జి.కోటేశ్వర్‌రావు తెలిపారు. పట్టణంలోని స్థానిక మీనా ఇంజనీరింగ్‌కళాశాల ప్రాంగంలో ఈనెల 16న ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిం ్వాహణాధికారి, ఎస్‌బిఇఇపి నోడల్‌అధికారి ప్రేమ్:కరణ్‌రెడ్డితో పాటు ఇతర జిల్లా నోడల్ అధికారులు పాల్గొని మొదటిసారి ఓటు వేస్తున్న యువతకు ఎన్నికల మొబైల్‌యాప్ వినియోగం, అవినీతికి తావులేని ఓటుహక్కు వినియోగంపై వారిని చైతన్యపర్చునున్నట్లు తెలిపారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ సమక్షంలో పలువురు చేరిక

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని చర్చిబజార్‌కు చెందిన న్యాయవాది కాశిమళ్ల సుధీర్‌కుమార్ అధ్వ ర్యం లో సుమారు 100మంది యు వకులు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమ క్షంలో పార్టీలో చేరారు. ఈ సం దర్భంగా వారికి సిద్ధార్థ గులాభి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. బిఆర్‌ఎస్‌లో చేరిన వారిలో జి.అరుణ్‌కుమార్, డి.చరణ్, టి.వినోద్, రమేష్, ప్రశాంత్, ప్రవీణ్, రాము, విజయ్, నాగరాజు, దాసు, వినోద్, నవీన్, రాము, ఫణీలున్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, సంపత్,గోపి, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.ఈదులగూడెంకు చెందిన బుడికెజంగాల కులస్తుల 20 కుటుంబాలు బిఆర్‌ఎస్ 4వ వార్డు ఇంచార్జి బొడ్డు నందకిశోర్‌యాదవ్ అధ్వర్యంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. సంక్షేమ పథకాలకు అకర్షితులై బిఆర్‌ఎస్‌లో చేరుతున్నాన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు అలుగుబెల్లి నాగరాజు, చల్లా వెంకన్న, బంటు శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

## రామానుజాచార్యుల సేవలు చిరస్మరణీయం

మిర్యాలగూడ క్రైం,నవంబర్ 15 ప్రభాతవార్త



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దివంగత ముడుంబై రామానుజాచార్యులు సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. బుధవారం పట్టణంలోని బృందావన్‌గార్డెన్‌లో జరిగిన రామానుజాచార్యుల పరమపదోవత్స కార్యక్రమానికి హాజరై అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యారంగంతో పాటు లయన్స్‌క్లబ్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలతో ఎనలేని సేవలందించిన అయన భావితరాలకు స్పూర్తిదాయకమన్నారు. సమాజాభివృద్ధి కొరకు నిరంతరం పరితపించే అయన లేనిలోటు తీర్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఎఎంసి వైస్‌చైర్మన్ కూందరు వీరకోటిరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రామానుజాచార్యులు సేవలు మరవలేనివి: ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థజాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,దివంగత ముడుంబై రామానుచార్యులు చేసిన సేవలు మరువలేనివని ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. పట్టణంలోని లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో బృందావన్‌గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రామానుచార్యులు పరమపదోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపక వృత్తిలో సేవలందించడంతో పాటు సమాజ శ్రేయస్సు కోసం అనునిత్యం పరితపించేవారని, వారు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.

## మిర్యాలగూడ వార్త



## ఆర్థిక సహాయం అందజేత

పెద్దవూర, నవంబర్ 15 ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన కీర్తిశేషులు పాతనబోయిన చంటి ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపిపి యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, యాదయ్య, మదు, గాలి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూళ్ళ లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడ్డి

పెద్దవూర, నవంబర్ 15 ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్ద వూర మండలం రావ ్నన గూడెంకు చెందిన స్వర్గీయ తూళ్ల లక్ష్మయ్య ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబానికి బుసిరెడ్డి ఫౌ ండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పా ండురంగారెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపిపి యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, యాదయ్య, మదు, గాలి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే వారిని నమ్మదు

మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త




మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా గత దశాబ్ధకాలంగా పనిచేస్తున్న తనపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రత్యర్థి పార్టీ వారు చేసే మోసపూరిత మాటలకు, ప్రలోభావాలకు గురికావద్దని మిర్యాలగూడ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అడవిదేవులపల్లి మండల ముఖ్యకార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ మనలోనే చీలికలు తీసుకవచ్చేందుకు ప్రత్యర్థి పార్టీల నాయకులు ప్రయత్నిస్తున్నారని, వారి పట్ల గులాభిశ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం వల్ల లబ్ధిపొందిన లబ్దిదారులను సమన్వయం చేసుకుంటూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వపథకాలను వివరించి బిఆర్‌ఎస్ విజయానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ధనావత్ బాలాజీనాయక్, జడ్‌పిటిసి కుర్రా సేవ్యా, పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చిన్నరామయ్య, వైస్‌ఎంపిపి మల్లేశ్వరిగోపినాథ్, సర్పంచులఫోరం అధ్యక్షులు కొత్తమర్రెడ్డి, అర్‌ఎస్‌ఎస్ మండల అధ్యక్షులు సూర్యానాయక్, కుర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గ ఎన్నికల బరిలో 23 మంది అభ్యర్థులు

మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త

ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహారణ గడువు బుధవారంతో ముగిసింది. మిర్యాలగూడ నియోజకవర్గంలో వివిధ ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు మొత్తం 23మంది బరిలో ఉన్నట్లు మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి, అర్డీఓ బి.చెన్నయ్య పేర్కొన్నారు. ఈనెల 13న నామినేషన్ల స్క్రూటినిల అనంతరం 33మంది అభ్యర్థులు మిగలగా బుధవారం నాటి ఉపసంహరణ గడువు ముగిసే సరికి 10మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 23మంది బరిలో మిగిలారు. ఉపసంహరణ ప్రక్రియను అర్వో కార్యాలయంలో సాధారణ పరిశీలకుడు అవినాష్‌చంపావత్(ఐఎఎస్), వ్యయ పరిశీలకుడు, డిఎం నింజే(ఐఅర్‌ఎస్) పర్యవేక్షణలో పకడ్భందీగా నిర్వహించారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. జూలకంటి రంగారెడ్డి(సిపిఐఎం), న ల్లమోతు భాస్కర రావు(బిఅర్‌ఎస్), బత్తుల లక్ష్మారెడ్డి(కాంగ్రెస్) ,సాధినేని శ్రీనివా స్‌రావు(బిజెపి), పి.అశో క్‌రె డ్డి(జ నశంఖారావం), కోల సైదులు (ప్రజావాణి), వస్కుల గోపి(ఎంసిపిఐయు), తరి ఎల్లయ్య(ధ ర్మసమా జ్‌పార్టీ), దేవులపల్లి కార్తీక్ రాజు(నవరంగ్‌కాంగ్రెస్), నందిపాటి జానయ్య(తెలంగాణసకలజనులపార్టీ), పెద్ద అంజయ్య వజ్జగిరి(బ హుజన ముక్తి),బొడ్డువెంకటేశ్వర్లు( ారతచై తన్యయువజన), కుక్కడాల మనోజ్‌కుమార్(విద్యార్థులరాజకీయపార్టీ), బంటు రవి(పిరమిడ్‌పార్టీ అఫ్‌ఇండ ియా), ఇండిపెండెంట్‌గా అబ్యర్థులుగా గుండ్రెడి జనార్ధన్‌రెడ్డి, పగడాల ఎల్లయ్య, బారెడ్డి లక్ష్మారెడ్డి, బాలుసాని కృష్ణయ్య, మట్టపల్లి అంకుల్మ, మల్లిడి వెంకటరామారెడ్డి, మహేశ్వరం చిరంజీవి, సయ్యద్ ఫరూక్, సైదాలావూరిలు బరిలో ఉన్నట్లు ప్రకటించారు.

# దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

*ఆలేరు, నవంబర్ 15, ప్రభాతవార్త:*

దివ్యాంగుల జీవితాలలో వెలుగు నింపుతున్న ఘనట సీఎం కేసీఆర్కే ఉందని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్రెడ్డి తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దివ్యాంగులను మోసం చేసాయని కేవలం 500 రూపాయల పిన్షన్ ఇచ్చేవి అన్నారు. ఇప్పుడు కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 4000 రూపాయలు ఇస్తున్న ఘనత వారికే ఉందన్నారు. మళ్లీ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి గెలవగానే 6000 రూపాయలు వికలాంగులకు చేస్తున్నామని హామీ ఇచ్చారన్నారు. ఆలేరు టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత



మహేందర్రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా అద్యక్షులు తిరుపలి చక్రధర్రెడ్డి, సంఘం జిల్లా నాయకులు బండ జాంగిర్, ఎండీ ఫయాజ్, నీల రామన్న, గుజ్జ అశోక్, వికలాంగుల తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ డైమండ్ ఇవంజిలికల్ మినిస్ట్రీలో ఘనంగా వార్షికోత్సవం

*పెన్పహాడ్, నవంబర్ 15, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని దూపహాడ్లో గ్రేస్ డైమండ్ ఇవాంజెలికల్ మినిస్ట్రీలో ఎనిమిదవ వార్షికోత్సవాన్ని మినిస్ట్రీ పౌండర్ రెవ దేవ తోటి జాన్ ప్రకాష్ పద్మారాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ ప్రకాష్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధలు అనుసరణీయమని అన్నారు. సంఘ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృసి చేయాలని అన్నారు. ఇందులో బాగంగా దంపతుల అన్యోన్యతపై చక్కటి సందేశాన్ని అందించారు. అనంతరం వార్షికోత్సవాల సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులకు భక్తులకు పంపిణీ చేశారు. స్తానిక సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు పాల్గొని వార్షికోత్సవం సందర్భంగా క్రైస్తవులకు శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ పౌల్, కత్తి ఉపేందర్, ప్రబుదాస్, వెంకటేశ్వర్లు, హవేల, క్రిస్టోపర్, గిద్యోన్, జేమ్స్ ఆనంద్, చిరంజీవి, శ్రీనివాస్, ఆశీర్వాద, జాషువా, యవ్వస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతో పత్తి సాగును పెంచాలి

*త్రిపురారం,15నవంబర్,ప్రభాతవార్త:*

వర్షాధార పంటల్లో ప్రధానమైన పత్తి సాగులో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియో సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం విస్తరణ విభాగం సహాయ సంచాలకులు డాక్టర్ స్వర్ణ లతా దేవి అన్నారు మండ లంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఆధిక సాంద్రత పత్తి సాగుపై నిర్వహించిన కిసాన్ మేళా వ్యవసాయ ప్రదర్శన అనంతరం కెవికె కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్.శ్రీనివాస్రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులకు మెట్ట వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వంలోని వివిద మంత్రిత్వశాఖల ఆర్థిక విభాగం సౌజన్యంతో అధికారులు ,శాస్త్రవేత్తల సహకారంతో అన్నిరకాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో పత్తి సాగు పెరిగిందని అందులో ప్రధానంగా తెలంగాణలోని నల్లగొండ జిల్లాలో 11లక్షల తేలికపాటి భూముల్లో నూతన పరిశోధకులు అభివృద్ధి చేసిన పత్తి విత్తనాలను విత్తి అధికఫల సాయం పొందేలా రైతులను ప్రోత్సహిస్తుందన్నారు. విశిష్ట అతిథి ఆర్ఏఆర్ఎస్ పాలెం ఎడిఆర్ డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ పత్తి సాగులో నూతన ఒరవడులకు శ్రీకారం చుట్టిన రైతాంగం మానవ రహిత సాగుకు ప్రాధాన్యతనిచ్చి నూతన వంగడాలతో అధిక దిగుబడులను సాధించడంతో పాటు పర్యావరణ చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రీయ పత్తి పరిశోధన స్థానం




ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆముత మాట్లాడుతూ పత్తి దిగుబడులపై రైతులకు వివరించారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ హెచ్ఆర్డి మేనేజర్ డాక్టర్ శరత్ చంద్రరెడ్డి మాట్లాడుతూ దేశంలో పత్తి సాగు పెరిగిందని, అందుకు రైతులను ప్రోత్సహించేందుకు తమ సహకారం అంది స్తామన్నారు.స్థానిక కృషి విజ్ఞాన కేంద్ర ం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్రావు మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగు, సాగు పెంచేందుకు రైతులకు లాభసాటి పద్ధతులను తెలియజేసేందుకు అవగాహన , శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట ్లు తెలిపారు. స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి లింగయ్య మాట్లాడుతూ ప్రస్తుత వేసం గి సీజన్లో వరి పంటల సాగుపై వివరించారు. అంతకుముందు వ్యవసాయ ప్రదర్శనలు వారు వ్యవసాయ పరికరాల పనితీరుపై అవగాహన కల్పించారు. కెవికె ఆధ్వర్యంలో పత్తి ,మిర్చి పంటల సస్యరక్షణపై రూపొందించినపలు అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు.పత్తి సాగులో రైతులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె.చంద్రశేఖర్, ఎస్.పల్లవి, సాయి కిరణ్,శ్రీధర్, శివప్రసాద్లతో పాటు వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్తోనే తండాల అభివృద్ధి


*జాజిరెడ్డిగూడెం 15 ప్రభాతవార్త*

ప్రజా సంక్షేమం కోసం గ్రామాలు, తండాలు, పట్టణాల అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్కుమార్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని కాసర్లపాడు, కొమ్మాల, నాణ్య తండా, లోయపల్లి, కోడూరు, తిమ్మాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 500 మంది జనాభా దాటిన తండాలను ప్రత్యేక గ్రామపం చాయతీలుగా మార్చి తండాల రూపురేఖలు మార్చిన ఘనత సిఎం కెసిఆర్కే సాధ్యమైంద న్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్, బిజెపి ఇతర పార్టీల నాయకులు, ప్రజలు అభివృద్ధికి గుర్తుకు వస్తాయన్నారు. పల్లె ప్రగతి, హరితహారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సర్కార్ ప్రత్యేక నిధులను అందించడంతో నేడు తండాలు, గ్రామాలు పట్టణాలను త లపి స్తు న్నాయన్నారు. అద్దంల ా సిసి రోడ్లు, ఇం టింటికి నల్లాలు, వీ ధి దీపాలు, శ్మశాన వా టికలు, డంపి ంగ్ యా ర్డు, చెత్త సేకరణ ట్రాక్టర్లు, హరితహారం మొక్కలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులతో తండాల రూపురేఖలు మారాయన్నారు. 2014కు ముందు తండాలు సాగునీరు లేక మంచినీరు లేక కనీస సదుపాయాలు లేక తండ్లాడే వాళ్లు అన్నారు. కనీస సౌకర్యాలు లేక గిరిజనులు ఇబ్బందులు పడ్డ విషయాన్ని గుర్తు చేశారు. 2014 తర్వాత కెసిఆర్ సిఎం అయ్యాక తండాల తండ్లాట తప్పించారన్నారు. . గిరిజన చిన్నారుల కోసం గురుకులాలను ఏర్పాటు చేసిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. మారుమూల తండాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రజలు మరోసారి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. బంజారాలకు కాంగ్రెస్ చేసింది శూన్యం



అన్నారు. ఆ పార్టీని నమ్మితే కర్ణాటక కష్టాలే ఇక్కడ పునరావృతం అవుతాయని అన్నారు. మోసపూరిత హామీలకు అడ్రస్ హస్తం పార్టీ అంటూ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్గౌడ్, ఎంపిపి మన్నే రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, సర్పంచ్లు జ్యోతిరాణి, వెంకటమ్మ, శాంతమ్మ, మాణిక్యం, ఎంపిటిసిలు భద్రమ్మ రామలింగయ్య, బికునాయక్, సురేష్, గ్రామశాఖ అధ్యక్షులు గదారి వెంకన్న, నాగు, మోహనచారి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



# సునీత గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

*ఆలేరు, నవంబర్ 15, ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్ పేట బీఆర్ఎస్ అబ్యర్థి గొంగిడి సునీత మహేందర్రెడ్డి గెలుపు కోసం వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, మాజీ సర్పంచ్ జంపాల దశరథ ఆధ్వర్యంలో కరపత్రాలతో కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని బుధవారం రోజున పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య, ఏఎంసీ డైరెక్టర్ కుందే సంపత్, సింగల్ డైరెక్టర్ కుళ్ల సిద్దులు, ఆర్ఎస్ఎన్ కన్వీనర్ కుళ్ల వెంకటేష్, యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, కార్యదర్శి ముద్దపాక విజయ్, రాయపురం శ్రీనివాస్, వట్టిపల్లి మల్లేస్, రాములు, వస్పరి బాలనర్సయ్య, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు బరిలో 21 మంది అభ్యర్థులు

*ఆలేరు, నవంబర్ 15, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బాగంగా ఆలేరు నియోజకవర్గంలో 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 31 మంది అబ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించగా సోమవారం రోజు జరిగిన స్క్రూటీనిలో 9 మంది తిరస్కరణకు గురయ్యారు. నామినేషన్ల ఉపసంహరణకు బుధవారం చివరి రోజు కావడంతో స్వతంత్ర అభ్యర్థి సునీత పోటీ నుంచి విమరించుకోగా 21 మంది బరిలో నిలిచారు. వారిలో ఉన్న పదిమంది స్వతంత్ర అబ్యర్థులు కావడం విశేషం, 2018 ఎన్నికల్లో 14 మంది పోటీలో ఉండగా, ఈ సారి మాత్రం 21 మంది బరిలో నిలిచారు. వారి వివరాలు గొంగిడి సునీత, బిఆర్ఎస్, బీర్ల ఐలయ్య కాంగ్రెస్, పడాల శ్రీనివాస్ బిజెపి, కందడి మణిపాల్రెడ్డి, గడ్డమీది శ్రావణి, ఏడిఆర్, పెంట రమేస్ బిఎంపీ, పెల్లెపల్లి ప్రహ్లాద, బుగ్గ శ్రీకాంత్, విద్యార్థి రాజకీయ పార్టీ, రసాల వినోద్కుమార్, శిఖ శ్రీనివాస్, యగ తులసి, పార్టీ, నుచ్చు శివకుమార్, స్వతంత్రులు: కొలిపాక బాలరాజు, గుజ్జుల రామచంద్రారెడ్డి, గున్నా శ్రీదేవి, జలిగాం శ్రీకాంత్, దరావత్ గోపినాయక్, పాలడుగు ఉపేంద్ర, బూక్య గణేష్, మొరిగాడి కృష్ణ, వెల్ల శ్రీనివాస్రెడ్డి, నుంచు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

*త్రిపురారం,15నవంబర్,ప్రభాతవార్త:*

ఈ నెల 30న నిర్వహించనున్న శాసన సభ ఎన్నికల్లో వినియోగించే పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనపై బుధవారం జోనల్ అధికారి వెంకట రవీందర్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల వనరుల కేంద్రం, బెజ్జికల్ ,మర్రిగూడెం పోలింగ్ కేంద్రాలను ఆయ పరిశీలించి అక్కడి వసతులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో మంచినీరు.ర్యాంపుల ఏర్పాటు, విద్యుత్ తదితర సౌకర్యాలపై స్థానిక బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు.

# మహాన్నదాన వితరణ కార్యక్రమం ప్రారంభం

*త్రిపురారం,15నవంబర్,ప్రభాతవార్త:*



హిందువుల పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మహాన్నదాన వితరణ కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలోని సాయి బాబా దేవా లయంలో స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్రెడ్డి -కవిత దంపత ులుప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వా హకులు రాంబాబు సహకారంతో కార్తీక మాసంలో అన్నిరకాల మాలధారణ చేసిన స్వాములందరికీ భిక్షను అందజేయనున్నట్లు తెలిపారు. మాలధారణ స్వాములు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆలేరు అభివృద్ధి గొంగిడి సునీత మహేందర్ రెడ్డితోనే సాధ్యం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నివాసంలో ఆలేరు నియోజకవర్గం వివిధ గ్రామాల నుంచి బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు రాజీనామా చేసి భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటి తొమ్మిదో వార్డు నుంచి దండబోయిన అనిల్ కుమార్, 9వ వార్డు కౌన్సిలర్ సిపిఐ ఆధ్వర్యంలో సుమారు 300 మంది బీఆర్ఎస్‌లో చేరారు. గుండాల మండలం మాసానిపల్లి గ్రామం నుంచి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామం నుంచి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేశారు. ఆత్మకూరు మండలం లింగరాజు పల్లి గ్రామం నుండి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామం నుంచి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే బొమ్మలామారం మండల కేంద్రం



నుండి సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పార్టీలో చేరిన వారందరికీ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.




# బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకై విస్తృతప్రచారం

**మోత్కూరు ప్రభాతవార్త:**



పాటిమట్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో పూజ చేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మి నరసింహా రెడ్డి, సర్పంచ్ దండేబోయిన మల్లేష్, గ్రామ శాక అధ్యక్షులు బండి రాజు, మండల ప్రధాన కార్యదర్శి గిరాగాని శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు గణగాని రాజేష్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గనగాని యాదగిరి, బండ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ కారుకే వేయాలే ఓటు

**రాజాపేట ప్రభాతవార్త:**



ఆలేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో భాగంగా బుధవారం రాజాపేట మండల కేంద్రంలో అవ్వ పింఛన్ వస్తుందా అని రాష్ట్ర రజక సంఘం ప్రధాన కారదర్శి సట్టు తిరుమలేష అడగగా ప్రతినెల నెల పింఛన్ వస్తుంది బిడ్డ అంటూ ఎంతో మురిసిపోతూ సమాధానం చెప్పింది. మరి ఓటు ఎవరికి వేస్తావు అనగా ఇంకెవరికి వేస్తాను బిడ్డా నా పెద్దకొడుకు కేసీఆర్ కారు గుర్తుపై వేస్తానని చెప్పింది. మరోసారి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి 50వేల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇలా సట్టు తిరుమలేశ తనదైనప శైలిలో ప్రతి ఓటరును కలుస్తూ ప్రేమతో పలకరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని వివరిస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ విషయంపై నియోజకవర్గంలో సట్టు తిరుమలేశకు ప్రత్యేక గుర్తింపు, అభినందనలు వస్తున్నాయి.

# భక్తిశ్రద్ధలతో గోవర్ధన పూజ

**భువనగిరి ప్రభాతవార్త:**



పట్టణంలో గోవర్ధన పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పసుపునూరి నాగభూషణం స్వగృహంలో ప్రత్యేకంగా శోభాయ మానంగా ఏర్పాటు చేసిన గోవర్ధన పూజ కార్యక్రమం అనేక మంది భక్తుల మధ్య అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. హరే రామ హరే కృష్ణ ధర్మ ప్రచారక్ భక్తులు ఈ కార్యక్రమానికి విచ్చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతో పాటటు చౌళ్ళరామారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎన్నికల అబ్జర్వర్ ఐఏఎస్ అధికారి బాలకిషన్ ముండా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లోని మౌలిక వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, ఎస్ఐ నాగరాజు, ఎంపిఓ ప్రేమ, బిఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రచారంలో గొంగిడి సునీత కూతుళ్ళు

**మోటకొండూర్ ప్రభాతవార్త:**



మండలంలోని చాడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతుళ్ళు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బతి శ్రీధర్ రెడ్డి, ఆత్మకూర్ పిఎసిఎస్ డైరెక్టర్ మహమ్మద్, బిఆర్ఎస్ నాయకులు మల్లగ సిద్ధులు, ముస్త్యాల సుదర్శన్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరైన రఘునాధపురం జేఏసీ

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం రఘు నాధపురం మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో భాగంగా 100వ రోజు లక్ష్మి నరసింహ స్వామి పాదల నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్ర చేపట్టినందుకు రాజాపేట పోలీసులు నమోదు చేసిన కేసులో భాగంగా బుధవారం కోర్టుకు మండల సాధన కమిటీ సభ్యులు 16 మబంది ఆలేరు కోర్టు మేజిస్టేట్స్ ముందు హాజరయ్యారు. తిరిగి జనవరి 24వ తేదీన వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో గాడిపల్లి శ్రవణ్, పల్లె ప్రవీణ్, బుడిగే పెంటయ్య, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, కటకం వెంకటేష్, గంజి పాండు, నల్ల అశోక్, బింగి పాండు, కటకం నగేష్, డొంకేనా మహేందర్, చల్లూరి చిన్న పోచయ్య, కలకుంట్ల కొమురయ్య, బత్తాం భలరాజు, బల్ల మురళి తదితరులు ఉన్నారు.

# మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఎన్నిక

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం మున్నూరు కాపు సంఘం మండల కమిటీని బుధవారం జిల్లా అధ్యక్షుడు సుంకరి సెట్టయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా ఆకుల బాలరాజ్, ఉపాధ్యక్షులుగా పలుగుల ప్రేమ్ కుమార్, మాడిశెట్టి సురేందర్, ప్రచార కార్యదర్శిగా కొన్ని దుర్వాసులు, కార్యదర్శులుగా పి.సతీష్ కుమార్, పలుగుల రజిని కుమార్, సహాయ కార్యదర్శిగా గడ్డి రవి, లక్కాకుల నరసింహులు, కోశాధికారిగా సింగం వెంకటేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి జిల్లా అధ్యక్షుడు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పలుగుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడు గోనే ప్రకాష్ పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి కృషి చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో మండలంలోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



మండల కేంద్రం నుండి గట్టు సింగారంకు వెళ్లే రహదారిలో పోలీసులు బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ద్విచక్ర వాహనంపై ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 8.26 లీటర్ల అక్రమ మద్యాన్ని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని మోత్కూర్ ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలియజేశారు.

# గుర్తుతెలియని అక్రమ వాహనాలను అదుపు చేయండి

## ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఇనుముల ఫిర్యాదు

మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంథని నియోజకవర్గంలో ఇతర రాష్ట్రాలకు చెందిన గుర్తుతెలియని వాహనాలు నంబర్‌ప్లేట్ లేకుండా తిరుగుతున్నాయని వీటిలో తిరుగుతూ ఓటర్లను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని ఇలాంటి వాహనాలపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంథని డివిజన్ అసెంబ్లీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంఛార్జీ ఇనుముల సతీష్ బుధవారం ఎన్నికల రిటర్ ్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయటానికి మహారా ష్ట్ర, కర్నాటక, ఛత్తీస్‌ఘడ్‌రాష్ట్రాల చెందిన వాహనాల్లో నంబర్‌ప్లేట్ లేకుండా బ్లాక్ అద్దాలతో ఉన్న వాటిలో గుర్తుతెలియని వ్యక్తులు తిరుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వాహనాల్లో ఎవరు తిరుగుతున్నారో పోలీసులు తేల్చాలన్నారు. గతంలో ఎన్నికల సమయంలో నంబర్‌ప్లేట్ లేని వాహనాల్లో పలు నేరాలకు పాల ్పడిన సంఘటనలు ఉన్నాయని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో




గతంలో జరిగిన సంఘటనలు జరుగకుండా అధికారులు పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా నంబర్‌ప్లేట్ లేకుండా నల్ల అద్దాలతో ఉన్న వాహనాల్లో తిరుగుతున్న వారిపైన అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర డిజిపి, జిల్లా కలెక్టర్, రామగుండం సీపీ, మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు సతీష్ తెలిపారు

# మంథని అసెంబ్లీ ఎన్నికల బరిలో 21 మంది

మంథని - ప్రభాతవార్త

మంథని అసెంబ్లీ ఎన్నికల బరిలో 21మంది ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ తెలిపారు. నామినేషన్ల ఉపసంహారణ అనంతరం 21 మంది పోటీలో ఉన్నారని 24మంది నామినేషన్లు వేయగా ముగ్గురు అభ్యర్థులు ఉపసంహరించుకున్నారని ఆయన తెలిపారు. కాగా ఎన్నికల బరిలో ఉన్న వారిలో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, చందుపట్ల సునీల్‌రెడ్డి, పుట్ట మధూకర్, అరికిల్ల రామకృష్ణ, చల్లా నారాయణరెడ్డి, చిట్యాల శ్రీనివాస్, అజిత్‌కుమార్ సాగి, పోతుల అన్వేష్, ఆర్ల నాగరాజు, చల్లా లక్ష్మణ్, నూనె రాజేశం, కొండ మహేందర్, పోతుల రాజేష్‌కన్నా, గట్టు కిషన్‌రావు, దుర్గం నాగేశ్వర్‌రావు, మాదం వెంకటేశ్, గోరిగే కిరణ్‌కుమార్, ఐరుగురాళ్ల సంతోష్,రణవేణ లక్ష్మణ్, నూనె సంజీవ్, బుట్టి దామోదర్ ఎన్నికల బరిలో వారి భవితవ్యం తేల్చుకోనున్నారు.

## ఆపదలో ఉన్న వ్యక్తికి చేయూత నందించండి

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ఎండి గౌస్ తనకు వచ్చిన వ్యాధికి చికిత్స చేయించుకోవటానికి ఆర్థిక స్థోమత లేకపోవటంతో ఆపన్న హస్తంకోసం ఎదురుచూస్తున్నారు. ఎండి గౌస్ గత కొంత కాలంగా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడు. వైద్యకోసం ఇప్పటివరకు రూ.15లక్షల వరకు కుటుంబ సభ్యులు ఖర్చుచేశారు. ఆయినను జబు ్బ నయం కావాలంటే మరో రూ.10లక్షలు ఆసుపత్రిలోచికిత్స కోసం అవసరం కావటంతో ఏం చేయాలో తెలియని స్థితిలో గౌస్ కుటుంబం ఉంది. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని గౌస్ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. గౌస్‌కుటుబాన్ని ఆదుకోవటానికి కమాన్‌పూర్‌లో ని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తమవంతుగా ప్రయత్నం చేస ్తున్నారు. గతంలో ఎం తోవ ందిని ఆదుకున్న హెల్ ్పింగ్ హ్యాండ్స్ సభ్యులు గౌస్‌ను ఆదుకోవటానికి ముందుకు వచ్చారు. గౌస్‌ను ఆదుకో ్‌వాల నుకునే వారు దాతలు 98 66 394575కు ఫోన్‌పే గూ గుల్‌పే చేయాలని హెల్పింగ్ హ యాండ్ ్స సభ్యులు కోరారు.



# గ్రామపంచాయితీ రికార్డులను పరిశీలించిన ఎంపిడివో

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలంలోని పేరపల్లి గ్రామపంచాయతీ రికార్డులను బుధవారం కమాన్‌పూర్ ఎంపిడివో శేషయ్యసూరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులకు లోబడి పనులు చేపట్టాలని రికార్డుల నిర్వాహణ సక్రమంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజ్యలక్ష్మి ఉన్నారు

## ఓటుహక్కు వినియోగంపై అవగాహన సదస్సు

మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త

ప్రస్తుత సాధారణ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఓటుహక్కు వినియోగంపై ఓటర్లను చైతన్యపర్చేందుకు గాను ఈనెల 16న కేంద్ర ప్రభుత్వ ప్రసార సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా క్షేత్రప్రచార అధికారి జి.కోటేశ్వర్‌రావు తెలిపారు. పట్టణంలోని స్థానిక మీనా ఇంజనీరింగ్‌కళాశాల ప్రాంగంలో ఈనెల 16న ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ ముఖ్య కార్యని ర్వాహణాధికారి,ఎస్‌బిఇఇపి నోడల్‌అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డితో పాటు ఇతర జిల్లా నోడల్ అధికారులు పాల్గొని మొదటిసారి ఓటు వేస్తున్న యువతకు ఎన్నికల మొబైల్‌యాఫ్ వినియోగం, అవినీతికి తావులేని ఓటుహక్కు వినియోగంపై వారిని చైతన్యపర్చనున్నట్లు తెలిపారు.

## ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపన్యాస పోటీలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం మానవ జీవనములో ప్రకృతి పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఎలిగేడు,ధూళికట్ట జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలల నుండి 8 మంది విద్యార్థులు పాల్గొని ఉపన్యాసించారు. మానవ జీవనంలో పక్రృతి పాత్ర పై ప్రసంగించిన సాహిత్య 9వ తరగతి విద్యార్థి మొదటి స్థానంలో నిలిచారు. ఈ నెల 17న జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉపన్యాస పోటీల్లో పాల్గొననున్నారు. న్యాయ నిర్ణేతలుగా జి.నవీన్‌కుమార్ బి.లావణ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దేవేందర్‌రావు,ఉపాధ్యాయులు సిఆర్పి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# తండ్రి ఆస్తిలో వాటా ఇప్పించుట గురించి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన గిరిమల్ల లక్ష్మీ తన స్వస్థలం పెద్దపల్లి రాజీవ్‌నగర్‌లో నివసిస్తున్నారు. తన పుట్టినిల్లు పెద్దాపూర్ గ్రామం తండ్రి ఇద్దరు ఆడపిల్లలు ఉండగా తేదీ 17/05/2021 రోజు తన తండ్రి మరణించగా,తన తండ్రి మరణించా,తన తండ్రి పేరున ఉన్న పెద్దాపూర్ గ్రామంలోని ఇంటి నెంబర్ 8-58 అట్టి ఇంటిని తన చెల్లెలు అగు గిరిమల లతపై గ్రామపంచాయతీ కార్యదర్శి,సర్పంచి భర్త కలిసి అక్రమంగా నాకు సమాచారం అందించకుండా మా తల్లి అయిన నరసమ్మ 83 సంవత్సరాలు మతిస్థిమితం సరిగా లేని పరిస్థితిని చూసి చేత దాన పట్టా చేయించుకున్నారు. దీనికి పంచాయతీ కార్యదర్శి నాన్న పేరు మీద ఉన్న ఇల్లును అమ్మ పేరుకు లంచం పొంది తప్పుడు ధ్రువీకరణ పత్రం రాసి ఇచ్చి పట్టా అయ్యే విధంగా చేశారు. దొంగ పట్టా చెసుకున్న మా చెల్లెలిపై సహకరించిన కార్యదర్శి,సర్పంచి భర్తపై తగు చర్యలు తీసుకోవాలని నా ఆస్తిలో నా వాట నాకు విధంగా చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు అందించారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ సమక్షంలో పలువురు చేరిక

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని చర్చిబజార్‌కు చెందిన న్యాయవాది కాశిమళ్ల సుధీర్‌కుమార్ అధ్వ ర్యం లో సుమారు 100మంది యు వకులు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమ క్షంలో పార్టీలో చేరారు. ఈ సం దర్భంగా వారికి సిద్ధార్థ గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో జి.అరుణ్‌కుమార్, డి.చరణ్, టి.వినోద్, రమేష్, ప్రశాంత్, ప్రవీణ్, రాము, విజయ్, నాగరాజు, దాసు, వినోద్, నవీన్, రాము, ఫణీలున్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, సంపత్,గోపి, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.ఈదులగూడెంకు చెందిన బుడికెజంగాల కులస్తుల 20 కుటుంబాలు బిఆర్ఎస్ 4వ వార్డు ఇంచార్జి బొడ్డు నందకిశోర్‌యాదవ్ అధ్వర్యంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అలుగుబెల్లి నాగరాజు, చల్లా వెంకన్న, బంటు శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

# ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనబరిచిన అభిజ్ఞ

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మండల సాంఘిక శాస్త్ర టీచర్స్ ఫోరం నిర్వహించిన గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ లో భాగంగా 6 నుండి 9 వ తరగతి విద్యార్థులకు ఉపన్యాస పోటీలను ఓదెల పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ పోటీలలో



తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని పి. అభిజ్ఞ 9 తరగతి తన ప్రతిభను కనబరిచి మొదటి బహుమతి సాధించిన అభిజ్ఞ కు జడ్‌పి హెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ బహుమతి అందజేశారు. మండల స్థాయి పోటీలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థినికి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి. జావేద్ అభినందనలు తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత

పెద్దవూర, నవంబర్ 15 ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన కీర్తిశేషులు పాతనబోయిన చంటి ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపిపి యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, యాదయ్య, మధు, గాలి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**మాడ్గులపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:**

మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌ఆవు ఆధ్వర్యంలో గత పది ఏళ్లుగా చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి అవినీతి ఆరోపణలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, వేములపల్లి పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఓటమి భయంతో ఎమె మ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ ్యర్థి బిఎల్ఆర్ చేస్తున్న అసత్య అవినీతి ఆరోపణలను మానుకోవాలని ధ్వజమెత్తారు. దాచేపల్లి మండలం మాదినపాడు గ్రామానికి చెందిన బిఎల్ఆర్ పదవికాంక్షతో సేవ ముసుగులో మిర్యాలగూడ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాడని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి రథసారథి ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించడం జీర్ణించుకోలేకనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులలో రైతు భరోసాపై స్పష్టత లేదని రైతులను మోసం చేసి మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు మాత్రమే అమలుకు సాధ్యం కాని వాగ్దానాలను చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ జావెద్, వల్లపుదాసు శేఖర్‌లు పాల్గొన్నారు.



# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 15 ప్రభాతవార్త**



నా ్యయవాదుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారంస్థానిక కోర్టు నందు బార్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన న్యాయవాదుల సమావేశంలో ఆయన పాల్గొని మాటా ్లడారు. న్యాయస్థాన భవన సముదాయాల నిర్మాణానికి, నా ్యయమూర్తుల వసతి గృహాల నిరా ్మణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం న్యాయవాదులు ఎంపి ఉత్తమ్‌ను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, కాల్వ శ్రీనివాసరావు, రవికుమార్, నట్టె సత్యనారాయణ,అంబటి శ్రీనివాస్, చల్లా కృష్ణయ్య, కుక్కడపు బాలకృష్ణ, చనగాని యాదగిరి, నవీన్‌కుమార్, నగేష్ రాథోడ్, క్రాంతికుమార్, రేణుకాదేవి, రమాదేవి, ప్రదీప్తి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వృద్ధుడు మృతి

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని 70 సంవత్సరాల వృద్ధుడు గత రాత్రి మరణించినట్లు ఎస్ఐ హరికృష్ణ తెలిపారు. పట ్ణంల ోగత కొంతకాలంగా భిక్షాటన చేసే వృద్ధుడు మంగళవారం రాత్రి ప్రభుత్వ ఆస్పత్రికి సమీపంలో రేకుల షెడ్ వద్ద అపస్మారక స్థితి లో ఉండగా మున్సిపాల్టీకి చెందిన కార్మికులు, శానిటరీ మే స్త్రి ఉడుగు నర్సింహారావు గమనించి పక్కనే ఉన్న ప్రభుత్వ కమ్యూనిటీ ఆస ్పత్రికి తరలించగా అప్పటికే వృద్ధుడు చనిపోయినట్లు వైద్యులు తెలియజేశారు. ఈ కేసులో విచారణ చేయగా మృతుడు ప్రతిరోజు రాత్రి రేకుల షెడ్ వద్ద నిద్రిస్తాడని సమీపంలోని షాపుల వారు తెలియజేశారని ఎస్ఐ తె లిపారు. మృతుడు తెల్లని గడ్డ ం కలిగి బక్కపలచగా ఉండి గళ్ల చొక్కా ధరించి ఉన్నాడని మృతుడి ఆచూకి తెలిసిన వాహుజూర్‌నగర్ ఎస్ఐ సెల్ నెం.8712586051కు కాల్ చేసి తెలపాలన్నారు.



# ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

**మేళ్ళచెరువు నవంబర్ 15 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ ్వరస్వామివారి ఆలయంలో, శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా గణపతి సహస్ర నామార్చనలు,ఆకాశదీపోత్సవములు, దీపప్రార్థనలు, అభిషేకములు, సహస్రనామ పారాయణములు, గుడిసేవలు, విశేష అర్చనలు,పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. మేళ్ళచెరువులో గల అన్ని దేవాలయాలలో ఆకాశ దీపోత్సవములు, దీపప్రార్థనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోహా నకృష్ణమాచార్యులువెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి సతీమణి ప్రచారం

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ సతీమణి కమల, జెడ్పీటీసీ జ్యోతితో కలిసి బుధవారం మండల కేంద్రంలోని ఇంటింటికి తిరిగి ఎన్నికల మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ సాంప్రదాయ బద్ధంగా కుంకుమ బొట్టు పెట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి తన భర్త కిషోర్‌కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్ధింఆచరు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ త్రివేణి, మాజీ ఎంపీపీ ఓర్సు లక్ష్మి, బొడ్డుగూడెం సర్పంచ్ రజిత, ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్ర, చేగోని మంజుల, చిప్పలపల్లి అరుణ, దాసరి వీరలక్ష్మి, మహిళా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లిమండలం జెతి రామ్ తండాలో బుధవారం జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిఆ ర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రవ ాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట ్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ సేవాలాల్ సంఘం అధ్యక్షుడు భూక్య రవీందర్ నాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.




# నియోజకవర్గ అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్‌నే గెలిపించండి

**మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త**



రాష్ట్రంలో అదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న తనను అదరించి, అశీర్వాదించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధిని కొనసాగిస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం ఎన్నికల్లో భాగంగా ప్రగతియాత్ర కార్యక్రమంలో చేపట్టిన ప్రచారం బుధవారం దామరచర్ల మండలంలోని కొత్తపేటతండా, దూద్యాతండా, కేతావత్‌తండా, గొన్యాతండా, బాలాజీనగర్, గణేష్‌పాడ్, తాళ్లవీరప్పగూడెం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన నాలుగు దశాబ్ధాల ప్రజాజీవితంలో గిరిజనులతో వీడదీయరాని అనుబంధం ఉందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు పథకాలు చేపట్టామని, అభివృద్ధిని కూడా అదే స్థాయిలో కొనసాగిస్తూ మారుమూల గ్రామాలకు సిసి, బిటి రహదారులతో పాటు డ్రైనేజీలు, విద్యుత్‌సరఫరా, చిన్ననీటి వనరుల ఏర్పాటు తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కోట్లాది రూపాయలతో నూతనంగా ఏర్పడిన తండాలను అభివృద్ధి చేసినట్లు గణాంకాలతో వివరించారు. గిరిజనులకు పోడుభూముల పట్టాలందించిన కెసిఆర్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.అభివృద్ధిని కాంక్షించే వారందరు కారుగుర్తుకు ఓటేసి బిఆర్ఎస్‌కు అండగా ఉండాలన్నారు. ఈ క్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, జడ్పిటిసి అంగోతు లలితాహాతీరాం, ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్‌చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, వైస్ఎంపిపి కటికం సైదులురెడ్డి, బిఆర్ఎస్ మండలప్రధానకార్యదర్శి దారాగాని వెంకటేశ్వర్లు, పలవురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా మాలధారణలు

**నార్కట్‌పల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**



హరిహరులకు ప్రీతికరమైన కార్తీక మాసంలో కఠినమైన నియమాలతో భగవంతుడిని ఆరాధించే భక్తులు దీఓఆ మాలలు ధరించడం ఎప్పటినుండో కొనసాగుతున్నది.కార్తీకమాసం సందర్భంగా బుధవారం మడంలంలోని మాండ్ర గ్రామంలో అర్చకులు ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యుల ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ ఆంజనేయస్వామి, శ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వాములవారికి పంచామృతాభిషేకములు, సింధూర అభిషేకములు నిర్వహించిన అనంతరం భక్తులు ఆయ్యప్ప, ఆంజనేయ మాలలను ధరించారు.అయ్యప్ప ఆంజనేయస్వాముల విగ్రహాలకు పంచామృత ాభిషేకములు, సింధూరాభిషేకములు, అష్టోత్తర శతనామ పూజలను అర్చనలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు మాలలు ధరించిన స్వాములు గురుజ రాములు, గురుజ వీరయ్య, జెనిగె శివ, మల్లెబోయిన నర్సింహ్మా, యాదయ్య, మేడి శంకరయ్య, పెరిక నాగేశ్, సత్తయ్య, రామలింగయ్య, శేఖర్ తదితర భక్తులు స్వాములు పాల్గొన్నారు.

# ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

## కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్

వరంగల్ ప్రతినిధి, నవంబర్ 15, ప్రభాతవార్త

ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని సికెఎం ఆస్పత్రి, పోచమ్మ మైదానం వద్ద ఆకస్మికంగా సందర్శించి ఫ్లైయింగ్ స్క్వాడ్ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు పరిశీలకులు మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించుటకు గట్టి నిఘా పెట్టాలని అన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిబద్ధతతో ఎన్నికల విధులను నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలకు పక్కగా పాటించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మదనయం ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం ఎన్నికల బందోబస్తు నిమిత్తం ఏనుమాముల మార్కెట్ యార్డులో ఉన్న కేంద్ర బలగాలను రాజేష్ కుమార్ కలిసి వారు రక్షణ కోసం నిర్వర్తిస్తున్న విధుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి బోనాల కిషన్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అజిత్ రెడ్డి, లైజన్ ఆఫీసర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## -భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు

భూపాలపల్లి (గణపురం), నవంబర్ 15, ప్రభాతవార్త

జరగబోయే ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సిఆర్‌పిఎఫ్ పోలీసులతో భారీ కవాత్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. ప్రజలను ఎవరైనా మద్యం, డబ్బులకు ప్రలోభాలకు గురి చేసిన పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. భారత రాజ్యాంగం సరైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కును తీసుకురాగా ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు తెలిపారు. ఈకార్య క్రమంలో చిట్యాల సిఐ వేణు చందర్, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి ఎస్ఐలు మచ్చ సాంభమూర్తి, జే.రమేష్, సుధాకర్, శ్రీధర్, సిఆర్‌పిఎఫ్ ఎస్ఐ షారుక్ ఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రగతి భవన్‌లో ప్రజలకు ప్రవేశం లేదు..!

ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :

జనగామ జిల్లాలో రజాకార్ల పోరాటంలో ముందుండి ఎదురొడ్డిన వీరుల అడ్డా అని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం జనగామ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకోసం నిర్వహించిన సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ జనగామ సభలోజన సందోహాన్ని చూస్తుంటే కాల నాగుల పనిపట్టడానికి పుట్టల్లో నుంచి చీమలు బయటకు వచ్చినట్లు ఉందని,





జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఓడించి బొందపెట్టడానికి వచ్చిన మీకు అభినందనలు అని తెలిపారు. ఈ ప్రాంతంలో పొన్నాల లేదని ఇక్కడ ఇబ్బంది జరుగుతుందేమోనని అనుకున్నానని, కానీ మిమ్మల్ని చూశాక ధైర్యం వచ్చిందన్నారు. కన్నతల్లిలాంటి పార్టీని, కార్యకర్తలను మోసం చేసిన వారిని బండకేసి కొడతామని నిరూపించారన్నారు. కేసీఆర్ పంచాన మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య చేరితే ఆయన గౌరవం ఏమైనా మిగిలిందా అని విమర్శించారు. ఈ ప్రాంతంలో మట్టికి ఒక పౌరుషం ఉందని, దొరల రాజ్యాంపై పోరాటం చేసి ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర ఈ ప్రాంతానిదన్నారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను మోసం చేసిన పొన్నాల అమెరికాలో మాట్లాడుకుని కేసీఆర్ పంచాన చేరాడని, జన గామ ప్రజలు లక్షకోట్లు దోచుక్కు దొంగవైపు ఉంటారో ధర్మంవైపు ఉంటారో తేల్చుకోండి అన్నారు. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రగతి భవన్‌లోకి కాంట్రాక్టర్లకు తప్ప ఎవరికీ ప్రవేశం లేదని, ప్రజలకు ప్రవేశం లేని ప్రగతి భవనం ఉంటే ఏందీ లేకుంటే ఏంద న్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురించి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అర్ధనగ్న ప్రదర్శన చేసి చెప్పిండని, వీరిద్దరి భాగోతం గడిలో ఉన్న దొరకు తెలుసునని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రభుత్వంలో పేదలను ఆదుకునేందుకు సోనియమ్మ ఆరు గ్యారంటీలను ప్రకటించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెలా రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు ప్రతియేటా ఎకరాకు రూ.15వేలు,, రైతుకూలీలకు ప్రతి యేటా రూ.12వేలు, ఇల్లుకట్టుకునే ప్రతి పేదవాడికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అంద చేస్తామన్నారు. కేసీఆర్ ఉంటే మీకు వచ్చే పెన్షన్ రూ.2వేలు కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడగొడితే రూ.4వేలు వస్తాయని, కాంగ్రెస్ అధికారంలోకి



రాగానే చేయూత పథకం ద్వారా నెలకు రూ.4వేలు పెన్షన్ అందిస్తాం అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, నాయకులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్ష ఫీజు గడువు పొడగింపు

మహబూబాబాద్ రూరల్, నవంబర్15, ప్రభాతవార్త

ఈ విద్యాసంవత్సరం మార్చిలో జరిగే పదోవతరగతి పబ్లిక్ పరీక్షల పరీక్ష ఫీజు గడువు డిసెంబర్ 2వరకు పొడగించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50ఆలస్య రుసుంతో డిసెంబర్ 12వరకు, రూ.200ఆలస్య రుసుంతో 21వరకు, రూ.500ఆలస్య రుసుంతో జనవరి 3వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. రెగ్యులర్ అభ్యర్థులు సబ్జెక్టుకు రూ.125చొప్పున చెల్లించాలని, ఫెయిల్ అయిన అభ్యర్థులు మూడు సబ్జెక్టుల కంటే తక్కువగా ఉంటే రూ.110, ఎక్కువగా ఉంటే రూ.125చెల్లించాలని, ఒకేషనల్ అభ్యర్థులు రూ.125తో పాటుగా రూ.60అదనంగా చెల్లించాలన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రూ.24వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.20వేల కంటే తక్కువగా ఉంటే వారికి ఫీజు మినహాయింపు ఉంటుందని వివరించారు. ఈ యేడాది యు డైస్ ప్లస్ నుండి ఎన్ఆర్ జనరేట్ అవుతుందని, స్కూల్ లాగిన్ నుండి చాలాన్ జనరేట్ తర్వాతనే ఫీజు చెల్లించాలని పెర్కొన్నారు. పూర్తి వివరాలకు ప్రధానో పాధ్యాయులు, విద్యార్థులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.బిఎస్ఈ. తెలంగాణ.గవ్. ఇన్ వెబ్సైట్‌ను సంప్రదించాలన్నారు.

# వ్యాదినిరోధక టీకాలు 100శాతం పూర్తిచేయాలి

మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త



వ్యాదినిరోదక టీకాలు మహబూబాబాద్ జిల్లాలో 100శాతం టార్గెట్‌ను పూర్తిచేయాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి అంబరీష అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని ఇందిరానగర్, సిగ్నల్‌కాలనీ, గోపాల్‌నగర్ అంగన్వాడి కేంద్రాల్లోని హెల్త్‌సెంటర్‌లో వ్యాది నిరోదక టీకాల కార్యక్రమాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను 12వారాలలో నమోదు చేయాలని, గర్భిణీ స్త్రీలందరికి టిడి వ్యాక్సిన్ ఇప్పించాలన్నారు. అసంక్రమిత వ్యాదులు బిపి, షుగర్, హైపాటెన్షన్‌లను ప్రాధమిక స్థాయిలో గుర్తించి చికిత్స అందించాలన్నారు. అదేవిధంగా దోమల ద్వారా వచ్చే వ్యాదులు మలేరియా, చికెన్‌గునియా, డెంగ్యూ, ఫైలేరియా వ్యాదులను అరికట్టేందుకు ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్షయవ్యాదిని గుర్తించడానికి తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. రక్తహీనత వాళ్లని గుర్తించి ఐరన్ ఫోలిక్ టాబ్లెట్‌లను ఇప్పించాలని ఆరోగ్య కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, కెవి రాజు, డిపిఎం రుక్ముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులతో స్వీప్ ప్రచార కార్యక్రమ బైక్‌ర్యాలీ

మహబూబాబాద్, నవంబర్15, ప్రభాతవార్త




భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ప్రభుత్వ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన బైక్‌ర్యాలీని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నుండి కోర్టు వరకు, అనంతరం బస్టాండ్ మీదుగా నర్సంపేట బైపాస్‌రోడ్డు నుండి ఐడిఓసికి చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఓటరు తమ ఓటుహక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని ప్లకార్డులను ద్విచక్ర వాహనానికి తగిలించు కొని ప్రచారం చేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం

పరకాల, నవంబర్ 15, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ నాయ కత్వంలో పరకాల నియోజక వర్గంను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోట్లాది రూపా యల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు ఇచ్చిన ధర్మారెడ్డిని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 59వ బూత్ కన్వీనర్ పిట్ట రమేష్ ఆధ్వర్యంలో బుదవారం ఆకులవాడ, పిట్టవాడ కాలనీల్లో కాలనీ వాసులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకే అని అన్నారు. ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి, కోట్లాది రూపాయలతో ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్‌మీడియా కన్వీనర్ బండి రమేష్‌గౌడ్, సల్మాన్, బాబురావు, మహిళలు పాల్గొన్నారు.

# 21వ తేదీలోపు హోటల్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు కే.జెండగే



భువనగిరి ప్రభాతవార్త: 21వ తేదీలోపు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన జూమ్ మీటింగ్ ద్వారా రిటర్నింగ్ అధికారులు, ఎఆర్ఓలు, సెక్టార్ అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లతో ఓటరు స్లిప్స్ పంపిణీ, వెబ్ కాస్టింగ్, సి-విజిల్ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ రేపటి నుండి 21వ తేదీలోపు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రతి వ్యక్తికి అందేలా చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఏరోజు ఎక్కడ ఎలా స్లిప్స్ పంపిణీ చేసేది వివరాలు షెడ్యూలును వారికి తెలుపాలని, స్లిప్స్‌తో పాటు ప్రతి ఇంటికి ఓటరు గైడ్ అందించాలని, అలాగే ప్రతి ఓటరుకు సి-విజిల్ యాప్‌పై అవగాహన కలిగించే కరపత్రం అందించాలని, స్లిప్స్ పంపిణీలో సెక్టార్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, స్లిప్స్ పంపిణీలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని తెలిపారు. స్లిప్స్ పంపిణీపై ప్రతిరోజూ పంపిణీ చేసిన వివరాలను పోలింగ్ స్టేషన్, నియోజకవర్గం వారిగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. పంపిణీ కానీ స్లిప్స్, సంబంధిత రశీదులు రిటర్నింగ్ అధికారికి అందజేయాలని సూచించారు. ఓటరు స్లిప్స్ పంపిణీ ప్రకారం ఏఎస్‌డి లిస్ట్ తయారు చేయాలని తెలిపారు. జనరల్ అబ్జర్వర్ సందర్శించినప్పుడు ఓటరు స్లిప్స్ పంపిణీపై పూర్తి సమాచారం తెలిపేలా మీ కార్యాచరణ ఉండాలని తెలిపారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వెబ్ కాస్టింగ్ కోసం సీఈఓ కార్యాలయం నుండి వచ్చే ఏజన్సీ నిర్వాహకులతో కెమెరాల సెటప్ కోసం కావలసిన ఏర్పాట్ల వివరాలను 17వ తేదీలోపు సమర్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కెమెరాలు ఏర్పాటు చేసినట్లు బూత్ లెవల్ అధికారి, లేదా సూపర్వైజర్ల సర్టిఫికెట్ ఇవ్వాలని, కెమెరాల ఏర్పాటు తరువాత అవి సురక్షితంగా ఉండేలా సంబంధిత హెడ్మాస్టర్లతో తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ ఏర్పాట్లు పక్కాగా ఉన్నట్లు ముందుగానే నిర్ధారించుకోవాలని, త్రి-పిన్ సాకెట్స్ తప్పనిసరిగా ఉండాలని, అలాగే పోలింగ్ కేంద్రాలలో వసతుల పట్ల ఇంకా ఏమైనా చిన్న చిన్న సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని, సెక్టార్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సీనియర్ సిటిజెన్సన, దివ్యాంగులు ఓటు వేసేలా పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్స్, వాలంటీర్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలింగ్‌కు ముందు రోజు 29 తేదీ నాడు పోలింగ్ కేంద్రాలకు వచ్చే పోలింగ్ సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని, పోలింగ్ రోజు ఉదయం మాక్ పోలింగ్ కోసం బూత్ లెవల్ ఏజెంట్లను రప్పించడానికి గాను కారోబార్, విఆర్ఏ తదితరులను ముందుగానే గుర్తించి వారికి ఐడి కార్డులు ఇవ్వాలని, వారి వివరాలను ప్రిసైడింగ్ అధికారులకు ముందుగానే ఇవ్వాలని సూచించారు. సువిధ అనుమతులను సకాలంలో ఇవ్వాలని, సి-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు ఉండాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు 16వ తేదీన పోటీలో ఉన్న అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీల నిబంధనలను వివరించాలని, ఎలక్షన్ ఎక్స్పెండీచర్ రిజిష్టర్ల నిర్వహణ, ఖర్చులకు సంబంధించి రేట్ కార్డు ఇవ్వాలని, ఓటరు స్లిప్స్ పంపిణీ షెడ్యూలు ప్రోగ్రాం ఇవ్వాలని, సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగుల ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన రూట్ ప్లాన్ వివరించాలని, సువిధ ద్వారా పొందే అనుమతులను వివరించాలని, ఇందుకోసం చెక్ లిస్టుతో సిద్ధం కావాలని తెలియజేస్తూ, అభ్యర్థులకు లేదా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సి-విజిల్ యాప్ వారి మొబైల్స్‌లో డౌన్ లోడ్ చేయించాలని, దానిని వినియోగించే పద్ధతులు వివరించాలని, వారితో సమావేశమైన మినిట్స్ పొందుపరచాలని సూచించారు. జూమ్ మీటింగ్‌లో కలెక్టరేటు కార్యాలయం నుండి జిల్లా అదనపు రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



నాగారం 15 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ వెంకట్రావు, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేలు ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతలలో సౌకర్యాలను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చెక్ పోస్టుల్లో తనిఖీ పకడ్బందీగా చేయాలి

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు




సూర్యాపేట, నవంబర్ 15, ప్రభాతవార్త: జిల్లాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్టులలో మరింత నిఘా పెంచాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు సంబంధిత కమిటీలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్ నందు ఏర్పాటు చేసిన జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థులు ప్రచారం చేయడం జరుగుతుందని సంబంధిత బృందాలు నిఘా మరింత పెంచాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న బ్యాంకులలో జరిగే లావాదేవీలు అలాగే డిజిటల్ లావాదేవీలపై గట్టి నిఘా ఉంచి లావాదేవాల రోజువారి వివరాలు అందించాలని సూచించారు. గృహోపకరణాలు, వస్త్ర దుకాణాలు గోదాములల్లో తనిఖీలు ఎక్కువ చేస్తూ స్టాక్‌ను పరిశీలించాలని సూచించారు. ఎప్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీములు నిఘా ఉధృతం చేయాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు స్వాదీనం చేసుకున్న వాటికి తప్పకుండా రసీదు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

# అభ్యర్థులు ఖర్చులు నమోదు చేసుకోవాలి

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు




దేవరకొండ, 15నవంబర్, ప్రభాతవార్త: నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నాటినుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు తమతమ ఖర్చుల వివరాలను నమోదు చేసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి దేవరకొండనందు నేడు ఉదయం 11గంటలకు తప్పకుండా హాజరు కావాలని ఆయన ఈ ప్రకటనలో కోరారు.

# గొంగిడి సునీతకు తండా వాసుల నీరాజనం



యాదగిరిగుట్ట ప్రభాతవార్త : ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట మండలం పరిధిలోని లప్పనాయక్ తండ, రాళ్ల జనగం, జంగంపల్లి, మైలారగూడెం, మల్లాపురం గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సునీతకు తండా మహిళలు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు పాలనలో ఆలేరు అభివృద్ధి ఎలా ఉంది అనే విషయాన్ని ప్రజలకు వివరిస్తూ తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ఆలేరు నియోజకవర్గంలోని యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం పునర్నిర్మాణం చేసి ఈ నియోజకవర్గంలోని అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన విషయాలను వివరిస్తూ, అలాగే బీఆర్ఎస్ మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజలకు అవగాహన కలిగే విధంగా ప్రచారం చేస్తూ మరోసారి కారు గుర్తుపై ఓటు వేసి ముచ్చటగా మూడోసారి తనను గెలిపించాలని ఓట్లను అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



